Regd No. H/NL 16

ఏడ్రిపతి 40 పైసలు

శుక్రవారం 26-12-75

ప్రతిఒక్కరికి ఉచితం!
న్యూయియర్, పొంగల్
సందర్భంగా
మా షోరూములో కొను ప్రతిఒక్కరికి
(స్కీంను బట్టి) ఫ్రీ గిఫ్ట్స్ ఇవ్వబడును.
ఈ అవకాశం 20-1-76 వరకే.
విజయా హిండాలియం
డిస్ట్రిబ్యూటర్సు
ఫోన్: 1515.
చిన్నబజారు - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 52

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
రమ్యమైన 2 వ వారం
షోలే SHOLAY
ధర్మేంద్ర, అమితాబచ్చన్, హేమమాలిని,
జయబాధురి, అంజాద్ ఖాన్, సంజీవకుమార్
నటించిన గొప్ప చిత్రం.

# కొత్తసంవత్సరంలో కొత్తమంత్రులు?

## మాజీమంత్రి వీరరాఘవులుకు పి.సి.సి. అధ్యక్షపదవి?

( మా హైదరాబాదు విలేఖరి )

రాజకీయంగా, ఆర్థికంగా వచ్చేసంవత్సరం మెరుగుగా వుంటుందని జ్యోతిష్కులు చెప్తున్నారు. గత అర్థసంవత్సరంలో వచ్చిన మార్పులు యీ జోస్యం నిజంకావచ్చుననే ఆశకు దోహదమిస్తున్నాయి. మన ఆర్థికాభివృద్ధి పథకాలు సత్ఫలితాలిచ్చే స్థితికి వచ్చాయిగనుక వచ్చే సంవత్సరం బాగుంటుందనుకోవడానికి అభ్యంతరంలేదు.

అందుకు మూలకారణం రాజకీయ సుస్థిరత. ఇంటా బయటా ప్రబలిన ముళ్ళచెట్లు తొలగించి దేశాన్ని నిష్కంటకంచేసిన యశస్సు ఇందిరాగాంధీ నాయకత్వానికి చెందింది. కాంగ్రెసులో కరడుకట్టిన ప్రజా వ్యతిరేకులను తొలగించేముందు తన నాయకత్వాన్ని ఆమె పదిలపరచుకొనవల్సి వచ్చింది. గిరి రాష్ట్రపతి ఎన్నికతో ఆ కార్యక్రమం పూర్తయింది.

అనంతరం కాంగ్రెసు ఎన్నికల వాగ్దా

కాని రెంటిలోనూ ఆమె నెగ్గింది. ప్రతిపక్షాలు సహించలేక ఒక్కుమ్మడిగా ఆమె నాయకత్వం బలహీనపరచడానికి కృషిసాగించాయి.

దేశవ్యాప్తమైన ప్రతిఘటనోద్యమం

> **శుభాకాంక్షలు**
>
> మా పాఠకులు, ప్రకటనదార్లు, అభిమానులకు
> ఇవే మా నూత్న సంవత్సర శుభాకాంక్షలు.
>
> —జమీన్ రైతు

నాలను చెల్లించడం ప్రారంభమైంది. కాని మళ్లీ ప్రతిబంధకం ఏర్పడింది. అటు బంగ్లాదేశ వ్యవహారాలు, ఇటు ప్రతిపక్షాల కార్యక్రమాలు- ఇందిరాగాంధి నాయకత్వానికి ఈరెండూ పరీక్షగానే ప్రారంభమైనాయి.

సృష్టించాలన్న ప్రతిపక్షాల ఎత్తుగడకు అలహాబాదు హైకోర్టు తీర్పు ఆగ్నిలో ఆజ్యం అయింది! ఐతే అత్యవసరపరిస్థితిని ప్రకటించి కిలెరిగి వాతపెట్టింది ప్రధాని ఇందిర.

వచ్చే జనవరికి ప్రధాని ఇందిర అధికారానికి వచ్చి పది సంవత్సరాలవుతుంది. తొమ్మిదేళ్ళుగా ఆమె చేస్తూవచ్చిన రాజకీయ సంస్కరణ కార్యక్రమం సత్ఫలితాలే ఈ సంవత్సరం మనకు అందుబాటులోకి వచ్చాయి. వచ్చేఏడు న్యాయంగా ఇంతకన్నా మంచిపంట ప్రజలకు రావల్సివుంది.

ఆర్థిక కార్యక్రమాల అమలుకు కృతనిశ్చయంతో, రాష్ట్రపభుత్వాలను విశ్రాంతి తీసుకోనియ్యడంలేదు. అందుకే వచ్చేఏడు ఇంతకన్న మిన్నగా వుండవచ్చునని ఆశించవచ్చు.

మనరాష్ట్రంవరకు 1975 మంచినే చేసింది. ధన, ధాన్యాలు పుష్కలంగా వున్నాయి- అంటే చీదరకం, ఆకలి చేనే లేవనికాదు. సంఘర్షణలు, సమ్మెలు, తగాదాలు లేవు. ఉన్నంతలో ప్రశాంతంగావే గడిచింది రాజకీయంగా, వచ్చేసంవత్సరం కొందరు కొత్తవారికి మంత్రిత్వాలు సిద్ధించవచ్చు. మాజీమంత్రి రాఘవులును ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిగా చేయాలనేకోర్కె ఫలించినా ఆశ్చర్యంలేదు.

అన్వర్థ నామధేయం కాకుండా రాక్షస నామ సంవత్సరం ప్రజాహితమే చేసింది. ఈ శతాబ్దంలో మూడుపాదాలు గడిచాయి. ఈఏడు ప్రారంభమయిన మంచి, ప్రపంచ శాంతి మిగతా నాలగోపాదంలో ఉండాలనేదే ఆశ. వెనుక్కు తిరిగిచూస్తే మొదటి అర్థశతాబ్దిలోనే రెండు ప్రపంచయుద్ధాలు జరిగాయి. ఈనాలుగోపాదంలో ప్రపంచం శాంతిగానూ, సుభిక్షంగానూవుంటే మానవజాతి ఐక్యంగా లోకకళ్యాణానికి కృషిచేసే వీలుంటుంది. భారతదేశం దీనికి నాంది పలికింది. ——

కాలములోని మార్పులకు ప్రజలలోని అభిరుచుల గమనింపే

పూర్ణా వారి

అధునాతన వస్త్రకళామందిరం

మావద్ద

నవనాగరీమణులకు లేపాక్షి ప్రింటింగ్ చీరలు; కలంకారీ చీరలు; రాజస్థాని ప్రింట్ చీరలు బోలెడన్ని.

ప్రేమికులకు ప్రత్యేకమయిన కామశాస్త్ర హాంకస్ ఒక ప్రత్యేక ఆకర్షణ!

రెడీమేడ్ దుస్తులు, ఆడవారి అలంకరణ సామగ్రి మరియొక ప్రత్యేకత!

ఇవన్నీ ఎందుకండి!

ముద్దులు మూటగట్టే చిన్నారిపాపల బట్టలనుంచి, అందాలుచిందే సూటింగులవరకు ఏ అన్ని అవసరాలకు

మా వస్త్రలత విభాగము ప్రారంభించబడినది.

గమనిక : మీకు కావలసిన వస్త్రాలకు ఒకచోటునుంచి మరొకచోటుకు తిరగనవసరంలేదు ఒకచోట షాపింగ్ వల్ల మీకు కాలం, శక్తి, డబ్బు కలసివస్తాయి.

ఈ కాస్త 15 రోజులలో ఎంతో ప్రోత్సాహమిచ్చిన నెల్లూరీయులకు మా కృతజ్ఞతలతో

మీ

పూర్ణా డిపార్టుమెంటల్ మేనేజిమెంట్

సుబేదారుపేట (ఫోన్ 1516) నెల్లూరు.



# శ్రద్ధాంజలి

కల్లకపటంలేని మహావ్యక్తి

బుచ్చి సమితి మాజీ అధ్యక్షుడు, రైతురాజు

## దొడ్ల లక్ష్మీనరసారెడ్డి

(పెనుబల్లి - కోవూరు తాలూకా)

స్వర్గవాసియై మూడేళ్ళు గడచింది.

( 27-12-75 )

ఈ సందర్భంలో వారికి మా

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఇట్లు,

కుటుంబ సభ్యులు - ఆప్త బంధు

అభిమానకోటి



## చెన్నా రెడ్డి కోదండరామ రెడ్డిగారు

తే 20—12—75 ది దివంగతులైరి.

### వారి ఉత్తరక్రియలు

తే 31—12—75 ది బుధవారము

నెల్లూరు తాలూకా, పెదచెరుకూరులో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

ఇట్లు,

కుమారులు,

చెన్నారెడ్డి వెంకారెడ్డి, చెన్నారెడ్డి చంద్రశేఖరరెడ్డి

కుమార్తెలు,

వేణుంబాక కామేశ్వరమ్మ, కొండ్రెడ్డి రాజేశ్వరమ్మ

అల్లుడు,

వేణుంబాక బాలకృష్ణారెడ్డి.


# జనార్దన్

శ్రీ రాక్షస మార్గశిర బహుళ అష్టమి
26-12-1975 శుక్రవారం

## శుభారంభం!

నిష్క్రమిస్తున్న 1975 మనకు చేసినకీడు మేళ్ళను సమీక్షించుకోవడం ఎంత అనవసరమో, ప్రవేశించబోతున్న 1976 దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు ఏమి ఇవ్వబోతుందో, ఏమంది చెయ్యబోతుందో ఊహించుకోవడమూ అంత అప్రధానమే. కానీ నెల్లూరు టౌనుకు సంబంధించినంతవరకు 1976 ఆశావహంగానే శుభకరంగానే వుండగలదనే నమ్మకం మునిసిపల్ బడ్జెటు కల్గిస్తూంది. నెల్లూరు మునిసిపాలిటీ చరిత్రలో ప్రప్రథమంగా వార్షికాదాయం కోటిరూపాయలుదాటింది. ఇది చెప్పుకోదగిన విషయం. 1976-77 ఆదాయం ఒక కోటి 35 లక్షలా 89 వేలు వుండగలదని; ఖర్చు కోటి 21 లక్షలా 72 వేలు వుంటుందని స్పెషలాఫీసరు శ్రీ పి. నాగేశ్వరరావు తెలియజేశారు.

ఈ మిగులు బడ్జెటుకు ప్రధాన కారణం ఇటీవలి పన్నులపెరుగుదలయితే, మరొక కారణం సెకండరీ స్కూలుటీచర్ల జీతభత్యాల బరువుబాధ్యతలను ప్రభుత్వం వహించడం. పన్నుల భారానికి పౌరులు బాధపడ్డారు; ముఖ్యంగా ఇంటిపన్నులు విపరీతంగా పెంచేశారని ఆందోళన చెందినారు. ఐనా అబాధ రేపటి సుఖానికి సోపానమైతే అందరూ హర్షిస్తారు.

పై సంవత్సరం వట్టణ[illegible] 20 లక్షలు వెచ్చించ బోతున్నారట. వీధుల్లో మరింత కాంతివంతమైన విద్యుద్దీపాలను అమర్చబోతున్నారట. హెచ్చు తక్కువ 4 లక్షలతో ఒక ఉన్నత పాఠశాలా భవనం నిర్మించడం, పాత భవనాల మరమ్మత్తులు వగైరాలకు 50 వేలు ఖర్చుచేయడం 1976 కార్యక్రమాల్లో చేర్చారు.

చిన్నబజారు ప్రాంతంలో ఇరుకుదొడ్డినయ మనిపించేవిధంగా, రొచ్చుగుంటలావున్న కూరగాయలు మార్కెటును వికేంద్రీకరించి, రామమూర్తినగర్, ఫత్తేఖాన్ పేట ప్రాంతాల్లో రెండు కూరగాయల మార్కెట్లు నిర్మించాలని మునిసిపాలిటీ తలపెట్టింది.

మద్రాసు బస్టాండు సమీపంలో [illegible] ఒక పార్కు నిర్మిస్తారట; టౌనులోని పార్కులను బాగుపర్చడానికి కృషిచేస్తారట. వెంకటేశ్వరటాకీసు ప్రాంతంలో అనాగరికంగా, అటవికంగా, అనారోగ్యకరంగా, అందవిహీనంగావున్న గుడ్డలుతికే స్థలాలను బాగుపర్చడానికి 40 వేలు ఖర్చు చేయబోతున్నారు. సౌత్ స్టేషన్ అండర్ బ్రిడ్జి నిర్మాణానికి తమవంతుగా 20 లక్షలు కేటాయించారు. -ఇవి 1976 వ్యయాలు.

పట్టణ పరిస్థితిని దృష్టిలో వుంచుకొంటే ఈ వద్దుల్లో దేన్నీ వద్దనలేము. పరిశుభ్రత దృష్ట్యానైతేనేమి, పౌరజీవితం కాస్త మెరుగుకావడానికైతేనేమి ఇవన్నీ అవసరాలే. ఇప్పుడుకాదు; ఎప్పుడో వీరి వుండాల్సిన కనీసావసరాలు. స్పెషలాఫీసరు పిలిపించి చూపునిలిపి, శ్రద్ధతో చిత్తశుద్ధితో పట్టణాన్ని బాగుపర్చడానికి పూనుకొన్నందుకు ఆయన్ను అభినందించాలి; ఆయనతో పౌరులు సహకరించాలి.

కానీ ఇవి చాలవు; ఇంకా జరగవలసినవి, అత్యవసరంగా జరిగితీరవలసినవి చాలా వున్నాయి. మంచిరోడ్లు, పరిశుభ్రమైన పార్కులు, మార్కెట్లు, మంచి లైట్లు

—ఇవన్నీ పౌరజీవితంలో ఒకభాగం మాత్రమే! అంతకంటే మౌలికంగా, ప్రాథమికంగా రావల్సిన మార్పులున్నాయి టౌనులో ఎన్ని కాలనీలు ఏర్పడుతున్నా, ఎన్ని దురాక్రమణలు తొలగించబడుతున్నా, మురికివాడలు అనారోగ్యకూపాలుగానే వున్నాయి ఆ వీధులే మరుగదొడ్లు; ఆ సందులే మురుగు కాల్వలు! మురికివాడల్లో నివసించే నిర్భాగ్యులకు తగిన సౌకర్యాలు కల్గించడం, ఆ అనారోగ్య గహ్వరాలనుంచి వాళ్ళను కాపాడడం మునిసిపాలిటీ ప్రథమ కర్తవ్యం.

పరిశుభ్రమైన, నవనాగరికమనిపించుకొంటున్న ప్రాంతాలలోకూడా దోమల బాధ చెప్పనలవికానంతగావుంది. కలిగినవాళ్ళకువంఖాలున్నాయి. కప్పుకోను దుప్పటిపేలికైనాలేని నిరుపేదలు ఈ దాడికెంతగా బాధలుపడుతున్నారో ఊహించలేము.

వీధికొళాయిలు సక్రమంగాలేవు. ఉన్నవి సక్రమంగా ఉపయోగపడడంలేదు. బురదగుంటలమాదిరి వుంటున్నాయి కొన్ని. అనారోగ్యానికి మొదటిమెట్టులవే! వాటిని బాగుపరచడం మునిసిపాలిటీది. ఇట్లాంటి కనీసావసరాలను తీర్చి, పౌరజీవితాన్ని బాగుపర్చడానికి మునిసిపాలిటీ ప్రయత్నించాలి.

ఏమైనా, ఇది శుభారంభం. 1976 ను సంతోషంతో స్వాగతం చెప్పేటవకాశం నెల్లూరీయులకు కల్గించిన మునిసిపల్ అధికారులను మరొకసారి అభినందిద్దాం!

—

# జనవాణి

## కిష్కింధాకాండ

నెల్లూరు మునిసిపల్ కమిషనర్‌గారు ఎంతో ఉత్సాహంతో, చిత్తశుద్ధితో టౌనుకెన్నో సౌకర్యాలు కల్గిస్తున్నారు;సంతోషం. కానీ టౌన్లో కోతులబాధ విపరీతంగావుంది. అమధ్య మునిసిపాలిటీవారు కోతులమీద దాడిచేశారని విన్నాంగానీ, వాటి జనాభా ఏమాత్రం తగ్గినట్లులేదు.

పొగతోట - కస్తూరిదేవి నగర్ ప్రాంతాల్లో వానరామాయిత్యం చెప్పనలవి కాకుండా వుంది. మిగిపి ఏమారితే ఇళ్ళలోకి దూరటం, నానారభసా చేస్తున్నాయి; ఇళ్ళు గుల్లచేసిపారేస్తున్నాయి. ఇంటిముందు చెట్లుగానీ వేసుకొనే ఆశలేదు.

కమిషనర్‌గారు ఈ కిష్కింధాకాండను గురించి కాస్త ఆలోచిస్తారా?

నెల్లూరు —ఒక ఇల్లాలు

## బస్సుల్లో అశ్లీలం!

బస్సుల్లో-ముఖ్యంగా టౌన్‌బస్సుల్లో-అశ్లీలసంభాషణ విపరీతంగా జరుగుతుండడంవల్ల స్త్రీలు ప్రయాణించడం దుర్భరంగా వుంది. ఆడవాళ్ళు వున్నారే అనే మర్యాదయినా లేకుండా బండబూతులు మాట్లాడ్డం, తిట్టుకోవడం, అరుచుకోవడం ఏం సభ్యత? బస్సువాళ్ళమీద కొంత అదుపు అవసరం అనిపిస్తోంది.

టౌన్‌బస్సుల్లో ఆడవాళ్ళు నిల్చొని ప్రయాణిస్తున్నా మగవాళ్ళు చలించడంలేదు. మద్రాసువంటి నగరాల్లో ఆడవాళ్ళు బస్సు ఎక్కుతూనే, వారికి స్థలంలేకపోతే, మగవాళ్ళు లేచి నిల్చొని, వారికి స్థలంచూపిస్తారు. స్త్రీలకిపోగామిగిలిందే పురుషులకు స్థలం. మన టౌన్‌బస్సుల్లో ప్రయాణించేవారు ఈ మర్యాదను పాటించడం అవసరం.

నెల్లూరు — డి. శ్రీనివాసులురెడ్డి

# మేము - మీరు

## నెహ్రూ సోషలిజం—సాధించనిదెవరు?

నెహ్రూ సోషలిజంగూర్చి శ్రీ పి. వి. రమణారెడ్డి వ్యాసం (డిసెం. 12) మెదడుకు మేతపెట్టే రచన; రచయిత అభినందనీయుడు.

నెహ్రూ ఆశయాలను మనప్రభుత్వం ఎంతవరకు సాధించింది అన్నది వేరే విషయం- అంటూ వ్యాసం ముగించారు. ఇక్కడ ప్రభుత్వం అంటే ఎవరు? 18 ఏళ్ళు నెహ్రూగారే పరిపాలించారుకదా ఈ దేశాన్ని? తర్వాతకూడా ఆయన అనుచరులైన కాంగ్రెసువారేకదా పాలిస్తున్నారు? మరి సోషలిజం సాధించలేకపోయిందెవరు? 'ఒక నిర్దిష్ట ప్రణాళిక ద్వారా క్రమబద్ధమైన ఆర్థికాభివృద్ధి సాధించడం' అనేమాట మంటకలిసిపోలేదా? ఐదవ పంచవర్ష ప్రణాళికాంతానికి తీరం చేరగల్గామా? 20 కోట్లమంది గర్భదరిద్రులు, 66 శాతం నిరక్షరాస్యులు, కించిత్ చైతన్యంలేని స్తబ్ధజడ ప్రకృతి-ఇవన్నీ నెహ్రూ ఆశయాలకు దిష్టిపెట్టడంలేదా?

పోనీ, సోషలిజం వైపుకైనా మనం పయనిస్తున్నామా? ప్రాంతీయ మతావాయ కులసంబద్ధిగాక, సిద్ధాంతాశయ ప్రాతిపదికమీద మన విద్యావంతులే ఓటువేయగల స్థితిలో మనంలేము? పొంగిపొర్లే వేదాల పంపకం అనికదా యిప్పటి అర్థం? తప్పుగాక, ఇక మన ఎన్నికల ప్రాణం ఏమిటి?

ఈ నిక్కృష్ట స్థితికి నెహ్రూలోని ఆదర్శం భావుకతగా, కాల్పనికతగా, స్వాప్నికతగా మారడం కారణమా? సోషలిస్టు నిర్మాణదశలో లౌకికవాదాన్ని జయించిన వేదాంతంఅనర్థకమా? ఇట్లాచూస్తే నెహ్రూ మానవతా మిశ్రితమైన పవిత్ర సామ్యవాద నిర్మాతగాగాక, పరిరక్షకుడుగా మాత్రం ఉండదగిన వ్యక్తా? ఆయన మార్దవత వెన్నుపోటు పొడిచిందా?

ఇవేవీ కాకుంటే మనం అతి భయంకరమైన సవాలు ఏదీ ఎదుర్కొననికారణంగా ఇట్లా స్తబ్దంగా వున్నామా? (టాయిన్‌బీ). లేదా మన సంస్కృతిలోనే - వార్షవారసత్వం-సోమరితనం, నిర్వేదం అంతర్లీనమైవుందా?

మల్లాం —పి. బాలసుబ్రహ్మణ్యం

## ఆడిటోరియం సూచన

రవీంద్రభారతి మోడల్‌లో నెల్లూరులో నిర్మించదలచిన ఆడిటోరియం (డిసెం. 19) అందరికీ అందుబాట్లో వుండాలి. దాన్ని పురాతన పురమందిరానికి జతపరచేటన్నా ప్రత్యేక విశిష్టత ఉనికి కల్గినదిగావుండి, శోభాయమానంగా రూపొందించడమే మంచిది.

సుబేదారుపేటనుండి టిబి సౌత్ స్టేషన్ దాకా సాగే కొత్తరోడ్డులో, వి ఆర్. హైస్కూలు క్రీడాస్థలానికి తూర్పువైపునవున్న విశాలప్రదేశం ఆడిటోరియంకు అనువైనదిగా వుంటుంది. అంతకంటే అనుకూల ప్రదేశం మరొకటిలేదేమో!

నిర్మాణప్రదేశం ఏదైనా, నెల్లూరికి శాశ్వతకీర్తి నార్జించిన మహాకవి తిక్కన పేరట 'తిక్కన కళాభారతి' అని దానికి నామకరణం చేయడం ఉచితంగా వుంటుంది.

నెల్లూరు —జి. ఆర్. వేదకొమ్మ

—

# పంచాయతీరాజ్ కు- ప్రభుత్వానికి మధ్యవున్న లంకెపోవాలె!

పంచాయతీరాజ్యంలో నేడు రెండు ప్రయోగాలు జరుగుతున్నవి. ఒకటి గుజరాత్‌లో, ఇంకొకటి ఆంధ్రప్రదేశ్‌లో. రెండికి మూలకారణం ఒకటే.

పంచాయతీలకు రాష్ట్రప్రభుత్వానికి లంకెవున్నది. ఈ లంకె పోతేగాని పంచాయతీరాజ్యం ప్రజల యోగక్షేమాలకై నిశ్చింతగా, నిర్భయంగా, స్వేచ్ఛగాకృషిచేయలేము.

అది జరగనినాడు వ్యక్తుత్వంలో సంక్షేమకాంక్షవలె పంచాయతీరాజ్యం ఒక శాఖగా మారిపోతుంది. కాని, అది శాఖగా మారినా, మళ్లీ క్రిందినుంది ఈ రాజ్యంలో వేరే ఎన్నికల తతంగం వున్నది. ఆతతంగాన్ని కంట్రోల్‌చేసే ఉపాయాలన్ని వికాసానికి రాగలవు.

పం. రాజ్యపు ఎన్నికలు వీలైనంత నిర్దుష్టంగా జరగడానికి మన రాష్ట్ర ప్రభుత్వం పథకం వేసింది. ఐనప్పటికీ, తక్కాలంగా, స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పంచాయతీలు వుండేవత్తర్వులు జారీ అనివల. ఇందుకు కారణం ఒకటేకాదన్పును. ఇప్పుడు అధికారంలో (పం. రాజ్ సంస్థలలో) వున్నవారు తమ ఆధిపత్యం మరొకపారి బలమణి రావలెననే ఉద్దేశ్యంతో కృషిచేసుకునే అవకాశం వున్నది. ఎన్నికల సమయానికి ఎవరికీ ప్రత్యేకమైన సౌకర్యం లేకుండా, అందరు సమానంగా పోటీచేసి, తమశక్తియుక్తులపైననే ఆధారపడి నెగ్గడమో, ఓడడమో జరగుతుంది. పార్టీలు తమ అభ్యర్థులుగా యోగ్యులైన వారిని సెలెక్టుచేసే వ్యవధికూడా వుంటుంది.

ఇవంతా జరిగినా, రాష్ట్రప్రభుత్వానికి-పం రాజ్ ఎన్నికలకూ సంబంధం సాన్నిహిత్యంగా వుండే, ముమ్మందు దిక్కులు రాక తప్పవు

గుజరాత్‌లో ఎందుకు కాంగ్రెస్ పార్టీ పం. రాజ్ లో మెజారిటీకై ప్రయత్నిస్తున్నది? ముమ్మందు రాష్ట్రప్రభుత్వాన్ని వశపరచుకోడానికి ఒక సోపానం స్థిరమై వుంటుంది.

అందువలన మా మనవి ఏమనగా, పం. రాజ్ ఎన్నికలను నిర్దుష్టంగా చేయండి. కాని, రాష్ట్రప్రభుత్వానికి నచ్చేనగా పం. రాజ్ కాకుండా చేయండి.

అన్ని పార్టీలు కలిసి ఒప్పందానికిరండి. ఇతర పార్టీలు చెప్పదగినది లేని పక్షంలో కాంగ్రెస్‌పార్టీలోని గ్రూపులు ఒక ఒప్పందానికి రండి. ఏమని?

పం.రాజ్ పనులువేరు. రాష్ట్రప్రభుత్వం పరిధివేరు. పం. రాజ్‌లో పలుకుబడి లేకున్నా, ప్రతిరగం వ్యక్తి శాసనసభకు ఎన్నికై రాగలడు. రాష్ట్రప్రభుత్వంలో పలుకుబడి-శాసనసభ్యుల బలం లేకున్నా, వల్లెంలో కార్యక్రమాలకు సమర్థులైనవారు పం. రాజ్‌లో ముఖ్యులుగా వుండగలరు.

పం. రాజ్‌లో వివిధ పార్టీల వ్యక్తులు, పార్టీ ప్రతినిధులుగా గాక, పం. రాజ్యానికి ప్రజాప్రతినిధులుగా గౌరవ ఎన్నుకోబడతారు. తమ పదవులను, పలుకుబడిని వారు శాసనసభ ఎన్నికలకు వినియోగించరాదు. వినియోగించినవారికి కఠినశిక్ష విధించే మార్గం కనిపెడితే మరీ మంచిది.

—కొరవ 10 వ పేజీలో

□□ చుండి జగన్నాథం □□

# ఉన్నలూరు—

## పవిత్రమైన వైద్యవృత్తి పక్కా వ్యాపారమైపోయింది!

ఇటీవల హైదరాబాదులో జరిగిన రెడీ డాక్టర్ల మహాసభ సమీచీనమైన ఒక తీర్మానం చేసింది. ప్రతి రెడీడాక్టరు ఒక పేదకుటుంబాన్ని దత్తత తీసుకొని, ఆ కుటుంబ వైద్య ఆరోగ్యాలకు బాధ్యత వహించాలనేది ఆ తీర్మాన సారాంశం. ఇది అమలు జరుగుతుందోలేదో, ఆ తీర్మానాన్ని ఎంతమంది రెడీడాక్టర్లు గౌరవిస్తారో ఏమోకాని, ఆచరణలో పెడితేమాత్రం వారికి, వారివృత్తికి ధన్యత చేకూరుతుంది.

అన్నివృత్తులలోకి వైద్యవృత్తి వుదాత్తమైందనిపేరు. మనిషికి బాధానివృత్తి కల్గించి, ఆరోగ్యాన్ని ప్రసాదించే అవకాశం డాక్టర్లకుతప్ప మరొకరికిలేదు. అటువంటి సేవాభాగ్యం కలగడమనేది పూర్వపుణ్యవిశేషమే కాని అది చేవుడు తమకు ప్రత్యేకంగా కల్గించిన అవకాశమని, మానవతకు పరిపూర్ణత సంపాదించుకొనే అపకాశమని ఎంతమంది డాక్టర్లు భావిస్తున్నారు? వైద్యవృత్తి కేవలం ప్రతుక్షవెరువే కాకుండా, సేవకు మహత్తరావకాశమని ఎంతమంది గుర్తిస్తున్నారు? అటువంటి స్పృహ గలిగిన డాక్టరు నూటికి కోటికి ఒక్కరైనా వున్నారా అగపిస్తుంది. అసలు లేరని ఈ రచయిత వుద్దేశ్యంకాదు; వైద్య సమానులైన అటువంటివారు అడుగుగా వున్నారు!

వైద్యవృత్తి పక్కావ్యాపారమైపోయింది. ధనసంపాదన తప్ప —దాన్ని సంపాదన అనడంకంటే దోపిడి అనడం సముచితం- డాక్టరుజీవితానికి మరో పరమార్థం లేదా అని విస్తుంది. ఒక వైపు ప్రభుత్వోద్యోగం, ఇంకోవైపు ప్రయివేట్ ప్రాక్టీసు; అది చీకటి అలంబన! ఆస్పత్రులలో అందరు కోసులు

### యథార్థవాది

రంబికి రానవరదు; పేదవాడైతే మరీ రాన వరదు! ప్రయివేట్ ప్రాక్టీసైనా అవదులు లేకుండా పోతున్నది. వున్న శక్తి సామర్థ్యాలు రాశికి సరిపోతున్నాయి; అలాంటి వారికి ఆస్పత్రులు ఆటవిడుపులైపోయాయి. ప్రయివేటు ప్రాక్టీసులోనైనా ఆశకు పరిమితిలేకుండావుంది. ఎంత స్పెషలిస్టు అయితేమాత్రం రెండు నిముషాలు రోగిని చూచినదానికి యిరవై ముప్పయ్యా! రోజుకి ఎంతమందిని చూస్తారో, ఎన్నిముప్పయ్‌లు వస్తాయో, అంతడబ్బు వీధిబేస్తారో తలపుకుంటే ఆశ్చర్యం వేస్తుంది. ఈనాడు మామూలుగావున్న డాక్టరు సంవత్సరం తిరగకముందే ఎక్కిరాయిపోతున్నాడు

—కొరవ 10 పేజీలో


నెల్లూరు పట్టణంలో

అపూర్వ చైతన్యం!

ఇండియా శిల్క్ హౌస్

నెల్లూరులో ఈ పగలు గుంపులు గుంపులుగా ఎక్కడికి పోతున్నారండి! రిక్షాల్లో పగలు! బస్సుల్లో పగలు! జట్కాలో పగలు! రైల్వేస్టేషన్‌నుంచి పగలు! కాలినడకతో పగలు!

నెల్లూరులో ఇంతహడావుడి యేమిటి? ఇదెక్కడి జనం!

ఓహో! వీళ్లంతా ట్రంకురోడ్డువైపునకు పోతున్నారండీ! అబ్బో! ట్రంకురోడ్డులో అసలే జనం నిండుగావుంటుంది! ఇప్పుడు మళ్లీ యీజనంతో ట్రంకురోడ్డు శ్రీ రంగనాథస్వామి రథోత్సవంలాగుందండి!

జనమంతా గుమిగూడేరు! చిన్నపిల్లలు, స్త్రీలు, పురుషులు, వృద్ధులు పెండ్లిపెద్దలు, కార్మికులు, రైతులు, ఒక్కరేమిటి జనమంతా ట్రంకురోడ్డువైపే పోతున్నారు.

ఏమండీ! ఈ జనమేమిటి? అందరూ అలా సంతోషంగా పోతున్నారు! వాళ్ళ ముఖాలు నవ్వుతున్న నందివర్ధనాల్లాగా వున్నవి! ఏమిటండీ హడావుడి? చెప్పండి బాబూ?

మీది యీ వూరుకాదా అండీ! కాబట్టే మీకు తెలియనట్లున్నది. ఇండియా శిల్క్ హౌస్‌ను ట్రంకురోడ్డులో ప్రారంభించినారు కదండీ!

అబ్బో! అది స్వర్గలోకమున్నట్టుంది! రంగనాయకులస్వామి అద్దాల మండపం వున్నట్టుంది! ఎంత కళ! ఎంత వెలుగు!

ఎన్నిరకాల గుడ్డలు! ఎన్ని అందమైన రకాలు! అబ్బో నేను యిప్పటి దాకా నెల్లూరులో యింత అంగడి చూడలేదండీ!

ప్రతిఒక్కరి చేతుల్లోనూ వస్త్రాల ప్యాకెట్లు!

చిన్నపిల్లలకు గౌనులు, యువతరానికి నవ్యనాగరికపు దుస్తులు, పట్టు చీరెలు..... అంతెందుకు—

ఇండియా శిల్క్ హౌస్

india silk house

అంటే ఇండియాలో వుండే ప్రతి పెద్ద కంపెనీ వస్త్రాలు వుండే దుకాణమన్నమాట!

ఆలస్యం చేయకండి! వెంటనే కదలండి! జనం మరీ రద్దీ అయిపోతున్నారు!

ఈ దినం మనకందరికీ పర్వదినం!

ఏనోట విన్నా ఇండియా శిల్క్‌హౌస్! ఎవాట చూచిన ఇండియా శిల్క్‌హౌస్!

ఏ పాట పాడినా ఇండియా శిల్క్‌హౌస్!

స్త్రీలకు ప్రత్యేకం : మీ శరీర సౌందర్యానికి నచ్చేవి, మెచ్చేవి ఎన్నుకొనేందుకు ప్రత్యేక డ్రస్సింగ్ రూము కలదు.

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

అధిక వ్యాపారం! కొద్ది లాభం! ఇదీ మా ధ్యేయం!

తే 28-12-75 ది ఉదయం 9-30 గంటలకు ప్రారంభోత్సవం జరుగును.

# చుండూరువారి 'ఆంధ్రదీపిక' గ్రంథచౌర్యమే!

[1848 లో 'ఆంధ్రదీపిక' అనే పేరుతో రెండు అకారాదిక్రమ తెలుగు నిఘంటువులు ప్రచురించబడ్డాయి. ఒకటి- మామిడి వెంకయ్యది; మరొకటి-చుండూరు రంగనాయకులుశ్రేష్ఠిది. వెంకయ్యగారి దీపిక ప్రసిద్ధం. చుండూరువారి నిఘంటువును ఇటీవల 'మాటకచేరి' శీర్షిక వెలుగులోకి తెచ్చింది; ఈ రెండు నిఘంటువులకూ గల సంబంధబాంధవ్యాలను, సాహిత్య చరిత్రలో స్థానాన్ని పరిశోధకులకు నిగ్గ తేల్చాలంటూ పాఠకుల ముందుంచింది.

అందుమీదట, కళాప్రపూర్ణ డాక్టర్ నిడుదవోలు వెంకటరావుగారు వ్రాసిన వ్యాసం గతవారం కొంత చదివారు. మిగతా ఈవారం చదవండి.

—సంపాదకుడు]

మామిడి వెంకటార్యుడు బందరునివాసి. బ్రౌనుదొరవారు తొలిసారిగా, కృష్ణా మండల న్యాయాధికారిగా బందరులోనే ఉద్యోగము ప్రారంభించిరి. ఆయన సంస్కృతాంధ్ర పండితప్రియుడు. కావున వెంకటార్యుని ఆంధ్రదీపికను, సంస్కృత శబ్దార్థ కల్పతరువు వ్రాతప్రతులను అతని యొద్దనుండి గ్రహించి, మదరాసు ప్రాచ్య లిఖిత పుస్తకభాండాగారమునకు చేర్చినాడు. ఈ కాలము క్రీ. శ. 1835 సంవత్సరము.

రంగనాయకులుశ్రేష్ఠి ప్రభుత్వోద్యోగి కాబట్టి ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగార ప్రతిని ప్రతి వ్రాయించి తనదిగా దానిని 1848 లో ముద్రించినాడు.

అయితే బ్రౌను దొరగారు మదరాసులో క్రీ. శ. 1852 లో నిఘంటువు ప్రకటించి, 1855 వరకు వున్నారు. అప్పటికి తెలుగున గల ముద్రితాముద్రిత గ్రంథములన్నిటిని ఆయన సేకరించినాడు. అందులో రంగనాయకులుశ్రేష్ఠి ఆంధ్రదీపిక యొకటి. మూలమును తాను చూచినవాడు కాబట్టి 1848 ముద్రణము కృత్రిమ ముద్రణము అని స్పష్టపరచినాడు. కాబట్టి మామిడి వెంకటార్యుని ఆంధ్రదీపిక, రంగనాయకులుశ్రేష్ఠి 'ఫోర్జరీ' చేసినాడు.

క్రీ. శ. 1848 ప్రాంతము తెలుగు గ్రంథాలముద్రణ చరిత్రలో మొదటి ఘట్టము. అప్పటికి ముద్రింపబడ్డ తెలుగు గ్రంథాలు ఒక్క ప్రభుత్వోద్యోగులకు,

**కళాప్రపూర్ణ**
**డా. నిడుదవోలు వెంకట్రావు**

తెలుగుభాషయందభిలాషగల బ్రౌనుదొర వారివంటి ఆంగ్లేయులకుతప్ప తక్కినవారికి తెలియవు. ఈ తెలుగు ముద్రణ వ్యవస్థకు కేంద్రము మదరాసు. అక్కడ గ్రంథము ముద్రితమైనయెడల తెలుగుదేశమంతటా వ్యాపించును. ఈ రహస్యమునెరిగినవాడు కాబట్టి రంగనాయకులుశ్రేష్ఠి యీపని చేసినాడు.

ఈకాలమునాటికి అకారాది తెనుగు నిఘంటువులు లేకపోలేదు.

విలియము బ్రౌను-(1809) కాంబెలు (1821), మారిసు (1832) అకారాది తెలుగు నిఘంటువులు రచించి ముద్రించినారు. కాని అవి పదములు తెలుగైనను ఇంగ్లీషుభాషలో అర్థములున్నవి. అవి తెలుగు ఇంగ్లీషు నిఘంటువులు.

కాని అకారాది తెలుగు-తెలుగు నిఘంటువులేదు. వైశ్యుడైన చుండూరిశ్రేష్ఠి యీ కిటుకు తెలిసికొన్నాడు. ఆంధ్రదీపిక తన పేర ముద్రించుకొన్నాడు.

ఆంధ్రదీపికకు సహస్ర దీనారములిచ్చి మదరాసు ప్రభుత్వమువారు కొన్నసంగతికి ఆధారము కనుపట్టలేదు. అట్టియెన బ్రౌను దానినిగూర్చి తెలిపెడివాడే. ఆ కాలమున అన్ని తెలుగు గ్రంథములను గూర్చిన విషయములాతనికి కరతలామలకములు.

మామిడి వెంకటార్యుని చరిత్రను బట్టిచూడగా, అది విక్టోరియా చక్రవర్తిని, ఆతని సంస్కృత పాండిత్యమునకు మెచ్చి యిచ్చినట్లున్నది. మామిడి వెంకటార్యునికి 'పండితరాయ' అను బిరుదు. ఈ బిరుదు సంస్కృతమున పండితులైనవారికే ఈయబడును. సుప్రసిద్ధుడగు జగన్నాథపండిత రాయలతరువాత తెలుగుదేశమున పండితరాయ బిరుదము పొందినవాడు వెంకటార్యుడే. ఇది విక్టోరియా చక్రవర్తినివల్ల యీయబడినది.

వెంకటార్యుని చిత్రపటముక్రింద ఆయననుగూర్చి యిట్లు వ్రాయబడివున్నది.

'శ్రీమద్వేదోక్తార్యాద్వైత పునరుద్ధారక, సంస్కృతాంధ్ర సాహితీ విరాజిత బృందావన నగర ప్రసిద్ధ నానారాజ్య సంస్థాన సంప్రాప్తమండలీ సమాన శబ్దార్థకల్పతర్వాది నానాగ్రంథ దాతుకీభరిణ, శతావధానాదిరచనా ధురంధర, శ్రీమతి హరాజచక్రవర్తిని దత్త సహస్ర దీనార పండితరాయ బిరుదప్రసిద్ధ, శ్రీమచ్ఛంకరాచార్య శిష్యాద్వైత మతనిష్ఠ సర్వమత కోవిద శ్రీ మన్మామిడి సూరనామాత్య పౌత్ర వేంకనార్య సుపుత్ర అపస్తంబ సూత్రాపస్తంభశాఖాధ్యాయి వెలనాటి సన్యాశికుల సగోత్ర పవిత్ర వేంకట పండితార్యోద్యుని వ్యరాజత్".

ఆకాలమున దీనారమనగా రూ. 3-50 వేయి దీనారములు రూ. 3500 లు. ఇప్పటి ధనమునుబట్టి రమారమి లక్షరూపాయిలు. ఈ కాలము క్రీ. శ. 1840.

—కొరవ 10 వ పేజీలో

# గవర్నరు సర్ థామస్ మన్రో దత్తమండల పర్యటనలో కలరాతగిలి మరణించాడు!

1826 మార్చి 10వ తేది శుక్రవారము పదిగంటలకు రామేశ్వరం చేరుకుని, గొప్ప పుణ్యక్షేత్రమైన ఆ దేవాలయంలో ప్రవేశించి గంగాజలంతో స్వామివారి అభిషేకం జరిపాము. ఆక్షేత్రంలో నిర్వర్తించవలసినవన్నీ నిర్వర్తించి ఆ మర్నాటిఉదయం సేతువుదగ్గరకు వెళ్ళాము. మూడురోజులు రాత్రింబవళ్ళు అక్కడ గడిపి, అక్కడ చేయవలసిన కలాపాలన్నీ జరిపి, పితృప్రపితామహులకు అర్పించవలసినవన్నీ అర్పించాము. ఇవన్నీ పూర్తిచేయటానికి నాకు చాలాశ్రమ అయ్యింది. రామేశ్వరానికి పోటుమీద తిరిగివచ్చాము. సముద్రంలో- అది తిమింగలంపిల్లో, పెద్ద చేపో ఏమో కాని-మాకు తారసపడి, మమ్మల్ని ఎదుర్కొని, మాపై దాడిచేసింది. కాస్తంతలో తప్పిపోయింది కాని లేకపోతే మునిగిపోయేవాళ్ళమే. అదృష్టవంతులం కాబట్టి ఆ ప్రాణగండం నుండి కూడా తప్పించుకున్నాము. పడవవేగంగా ప్రయాణంచేసి వొడ్డు పట్టటం వల్ల మధ్యాహ్నం ఒంటిగంటకు మళ్ళీ రామేశ్వరం దేవాలయం చేరుకున్నాము. అక్కడ పూర్తిచేయవలసిన నైమిత్తిక కార్యకలాపాలు పూర్తిచేసుకున్నాము. మార్చి 16వ తేది వరకు రామేశ్వరంలోనే వుండిపోయి, ఆ చుట్టుప్రక్కలవుండే పవిత్రప్రదేశాలు, క్షేత్రాలు అన్నీ దర్శించాము. ఇటువంటి వాటిలో గంధమాదన పర్వతంకూడా దర్శించాము. అక్కడ తపస్సుచేసుకొంటున్న వృద్ధసన్యాసిని ఒకరిని దర్శించాము.

16వ తేది మధ్యాహ్నం రామేశ్వరం వదిలిపెట్టి పాంబన్‌సరస్సువాటి, అక్కడ మా బండ్లు, ఎడ్లు, గుర్రాలు, విడిసి వుండటంచూశాము. అక్కడే ఒకసత్రంలో ఆ రాత్రి గడిపాము. 7 రోజుల రామేశ్వర యాత్ర శ్రమసంబంధమైన అలుపు తీర్చుకుంటూ ఆ మర్రోజుకూడా అక్కడే గడిపాము. 18వ తేదిన ఆ ప్రాంతం వదిలి, అక్కడనుండా ప్రయాణంచేసి, ఆ రాత్రి దర్భశయనం చేరుకున్నాము. అక్కడ మూడురోజులుండి, ఆచరించవలసిన పుణ్యకర్మలన్నీ పూర్తిచేసుకున్నాము. మార్చి 20వ తేది అగ్రహారంవదలి, భోజనంవేళకు రామనాథపురం చేరి, విడిసాం చేశాము. మార్చి 21 తేదిన దేవిపట్నం చేరుకొని అక్కడ నా రెండోభార్య (అకాలమృత్యువాత పడినదిమె) శ్రాద్ధం నిర్వహించాను. 22వ తేది పరమకుడి చేరుకున్నాము. 23వ తేది వనవత్కాంతేరు అక్కడనుండి

**వెన్నెలకంటి సుబ్బారావు జీవయాత్రా చరిత్ర**
**— అనువాదం —**
**డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు**

24వ తేది శుక్రవారం రాత్రి క్షేమంగా అందరమూ మధుర చేరుకున్నాము. మధుర అత్యంత పవిత్రక్షేత్రం కాబట్టి ఏప్రిల్ 3వ తేదివరకు మేము అక్కడే గడిపాము. ఈ తొమ్మిదిరోజులూ తరచు మేము మీనాక్షి అమ్మవారిని, సుందరేశ్వర స్వామిని దర్శించుకున్నాము. రెండు మూడురోజులు నా స్నేహితుడు, బంధువు అప్పుడక్కడ డిప్యూటీ శిరస్తదారుగా ఉన్న రావిపాటి రామస్వామయ్య నన్ను ఆహ్వానించి వారింట్లో ఉండనిచ్చారు. ఒకరోజు రాత్రి విందుభోజనానికి, భోగంమేళానికి, కలెక్టరుకచేరీలో హెడ్ క్లార్కైన వెంకోజీరావు ఆహ్వానించారు. ఒకసారి నేను అక్కడి ప్రధానకలెక్టరుగారైన రోబ్ పీటర్‌గారిని దర్శించాను. ఆయన చాలా సంతోషంగా నాకు స్వాగతం పలికారు. ఏప్రిల్ 3వ తేదిన మధుర విడిచి, మేలూరు, కొట్టంపట్టి, తొరంకుర్చి, వెరల మల్లంమీదుగా 1826 ఏప్రిల్ 6వ తేది,

—కొరవ 10 వ పేజీలో


మాకో పెస్టిసైడ్స్

ఇప్పటికి శ్రేష్ఠమైనవి. గిట్టుబాటైన ధరలు కలవి.



• పెక్కు ఏళ్ల తరబడి క్రమం తప్పక వాడిన మీదట ఉపయోగకరమైనవని రుజువైంది.

• ఎంతో శక్తివంతంగా క్రింది పంటలను పీడించే నాశనకారకమైన తెగుళ్ళను అదుపులో పెడతవి. వరి, ప్రత్తి, టీ, మొక్కజొన్న, జొన్న, వేరుశెనగ మరియు తదితర పంటలు.

• మాకో ప్రాడక్టులు నాణ్యతలో, ధరలో, వినియోగదారులకు సేవ చేయడంలో పెట్టింది పేరు

MACCO

మైసూరు అగ్రో కెమికల్ కంపెనీ

6. నేత్రావతి బిల్డింగ్ దాల్ మట్ట, మంగళూరు-575001
ఫోన్: 7062. గ్రామ్స్: 'MYCHEM'
టెలెక్స్: 082-226.


## నెల్లూరు స్టేషనుకు రైళ్ల రాకపోకలు

1975 నవంబరు 1వ తేది నుండి

| | | దక్షిణం | | ఉత్తరం |
|---|---|---|---|---|
| హైదరాబాదు-మద్రాసు ఎక్స్‌ప్రెస్ | ఉ. | 6-00– 6-05 | సా. | 4-56– 5-01 |
| హౌరా-మద్రాసు ,, | ఉ. | 9-20– 9-25 | సా. | 5-32– 5-47 |
| న్యూఢిల్లీ-మద్రాసు జి. టి. ,, ఏ.సి. | ఉ. | 7-45– 7-50 | రా. | 10-47–10-52 |
| పూరి-రేణిగుంట ఎక్స్‌ప్రెస్ | మ. | 1-00– 1-10 | మ. | 2-47– 2-57 |
| జయంతి జనతా ,, | ఉ. | 11-38–11-40 | రా. | 1-49– 1-51 |
| హౌరా-మద్రాసు జనతా ,, | మ. | 2-35– 2-40 | మ | 12-22–12-37 |
| న్యూఢిల్లీ-మద్రాసు లింక్ ,, | మ. | 2-00– 2-05 | మ. | 11-52–11-57 |
| జమ్ము-మద్రాసు జనతా ,, | సా. | 4-40– 4-45 | సా. | 7-07– 7-27 |
| విజయవాడ-మద్రాసు పార్సిల్ | రా. | 9-00– 9-10 | ఉ. | 6-25– 6-35 |
| కాకినాడ-తిరుపతి ప్యాసింజరు | రా. | 12-05–12-15 | రా. | 3-45– 3-55 |
| విజయవాడ-మద్రాసు ప్యాసింజరు | రా. | 4.00– 4-10 | రా. | 9-55–10.05 |
| కాకినాడ-మద్రాసుసర్కార్‌ఎక్స్‌ప్రెస్ | రా. | 2-15– 2-20 | రా. | 1-57– 2-02 |
| హౌరా-మద్రాసు మెయిల్ ఏ.సి. | రా. | 12-40–12-45 | రా. | 12-02–12-07 |
| తిరుమల ఎక్స్‌ప్రెస్ | రా. | 3-00– 3-05 | రా. | 12-17–12-22 |

ఉత్తరంపోయే మద్రాసు-ఢిల్లీ జి. టి. ఎక్స్‌ప్రెస్ ఏ. సి.-సోమ, శనివారములు
దక్షిణంపోయే మద్రాసు-ఢిల్లీ ,, ,, ,, -బుధ, శుక్రవారములు
ఉత్తరంపోయే జయంతి జనతా ఎక్స్‌ప్రెస్-సోమ, బుధ, శుక్రవారాలు మాత్రం
దక్షిణంపోయే ,, ,, ,, -సోమ, గురు, శనివారాలు మాత్రం



వాకాడుహాస్టలు పిల్లలమధ్య గవర్నరు ఎన్. ఓబులురెడ్డి-వారిననుసరిస్తూ జనార్దనరెడ్డి, పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి

# వాకాడుసంస్థలకు గవర్నరు ఓబులురెడ్డి ప్రశంస

తిరుపతి వెళ్ళినవారు తిరుచానూరును దర్శించుకోకుండా తిరుగుముఖం పట్టరట; వాకాడు వచ్చినవారు కోటకు వెళ్ళిరావడం, కోటకు వెళ్ళినవారు ఆదేశంతో వాకాడునూ దర్శించుకోవడం ఇటీవల ఒక ఆనవాయితీ అయినట్లుంది. తేడా-అవి పుణ్య క్షేత్రాలు, ఇవి రాజకీయ క్షేత్రాలు; అక్కడ మొక్కులు తీర్చుకొంటారు; ఇక్కడ మొక్కులు అందుకొంటారు.

గవర్నరు శ్రీ ఎన్ ఓబులురెడ్డికీ ఈ ప్రాసుపట్టడం తప్పనిసరి అయినట్లుంది- ఇక మంత్రులు, ముఖ్యమంత్రులమాటేంటి? ఓబులురెడ్డిగారు 19 తేది మధ్యాహ్నం విద్యానగర్, వాకాడును సందర్శించి, ఆతిథ్యం స్వీకరించి, తిరుగుప్రయాణంలో కోటకు వెళ్ళి, ఒక రిబ్బను కత్తిరించి చక్కా వెళ్ళారు.

ఉదయం సరిగ్గా 9-30 లకు నాయుడుపేట రెస్టుహౌస్ చేరుకొన్నారు గవర్నరు. వి. వ, వి.కాం. అధ్యక్షాది అనధికారులు, కలెక్టరు, డి. ఆర్. ఓ. వగైరా అధికారులు గవర్నరును స్వాగతించారు.

అక్కణ్ణుంచి నేరుగా విద్యానగర్; ఎన్. సి. సి. విద్యార్థులు వందనం స్వీకరించి-"ఈ సంస్థల్లో విద్యార్థులు క్రమశిక్షణాయుతంగా వుంటారని విన్నాను. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని రూపొందిస్తున్నాయి యీ సంస్థలు. ఈ స్థాయి నిలుపుకొని, సంస్థకు మంచిపేరుతెండి" అని ఉద్బోధించారు. కాలేజి కలయదిరిగి చూశారు.

తర్వాత వాకాడు; అక్కడా ప్రతి అంగుళం పట్టిచూడారా అన్నట్లు అన్ని సంస్థలూ నిశితంగా పరిశీలించారు; పిల్లకాయలను పలకరించారు. సభలో శ్రీ బాలకృష్ణారెడ్డి సంస్థల నేపథ్యోత్పత్తి చరిత్రను వివరించారు; ఇటీవల ఏర్పడ్డ గడ్డు పరిస్థితులను విశదీకరించారు. ప్రభుత్వం నుండి సంస్థలకు 14 లక్షలా 76 వేలు రావల్సివుందని; అందుగ్గాను 6 లక్షలు మాత్రం యిద్యారని; మిగతా 8 లక్షలు త్వరలో విడుదలయ్యేట్లు గవర్నరు సహాయంచెయ్యాలని అర్థించారు.

జనార్దనరెడ్డి స్వాగతిస్తూ-పేరేటి పాలనలో సంస్థలకుతగిలిన దెబ్బనుండి, వెంగళరావు ముఖ్యమంత్రిత్వంలో కోలుకొన్నామని; వెంగళరావే లేకపోతే ఈ సంస్థ

## జిల్లావార్తలు

లేమయ్యివుండేవో వూహించుకోలేమని అన్నారు. ప్రివెంటివ్ మెడిసిన్‌కు ప్రాధాన్యమిచ్చే వైద్యశాలను, వ్యవసాయ విజ్ఞానాన్ని పెంపొందించే 'కృషి విజ్ఞాన కేంద్రా'న్ని-ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సును-స్థాపించాలనివుందని అన్నారు.

తర్వాత ముఖ్యమంత్రి వెంగళరావు చిత్రపటాన్ని గవర్నరు ఓబులురెడ్డిగారు ఆవిష్కరించారు. రాష్ట్రగవర్నరుచేత చిత్రపటాన్నావిష్కరింప చేయించుకొన్న మొట్టమొదటి ముఖ్యమంత్రి వెంగళరావుగారేనేమో! ధన్యజీవి!

వాకాడు సంస్థలు చూడదగినవి; క్రైస్తవ మిషనరీల తర్వాత అంతటి దీక్షతో నడపబడుతున్న సంస్థలవి-అని వెంగళరావు చెప్పినమీదట ఆ సంస్థలకు వద్దామనుకున్నారు గవర్నరు. ఈ మాదిరి, ఇంత పెద్దయెత్తున విద్యాసంస్థలు నడిపేవారు దేశం మొత్తంమీద లేరని; కులమత భేదాలు లేని యిట్లాంటి సంస్థలు ఇంకా ఎక్కువగా రావాలని అన్నారు. గ్రాంట్ల విషయంలో తానేమీ చెప్పేందుకు వీల్లేకపోయినా, ఈసారి బడ్జెటులో విద్యకు ఇంకా ఎక్కువ ఖర్చు చేసే అవకాశాలున్నాయి గనుక, అప్పుడు యిట్లాంటి సంస్థలకు సహాయం చెయ్యవచ్చునన్నారు.

హరిజనులకు వేరుగా హాస్టళ్ళు పెట్టడం మంచిదికాదని, హాస్టళ్ళలో అన్ని కులాలవార్నీ చేర్చుకోవాలని, హరిజనులకు ఉచిత భోజన సౌకర్యం కలించడం అవసరమని; హరిజనులు, హరిజనేతరులు అనే తేడా పోయేట్లు చెయ్యాల్సింది హాస్టళ్ళేనని గవర్నరు అన్నారు. అట్లాగే, హరిజనులకు ఊరికి దూరంగా ఇళ్ళస్థలాలివ్వడం, వేరుగా కాలనీలు కట్టించడం మంచిది కాదన్నారు. ఊరిమధ్య ఖాళీస్థలంవుంటే, దాన్నే హరిజనులకు యిచ్చి, వారు ఇతర గ్రామస్థులలో కలిసిపోయేట్లు చెయ్యాలన్నారు.

గంటాగంటన్నరలో ముక్తసరిగా ముగిసిన ఈ కార్యక్రమం, గవర్నరు హోదాకు దీటుగా హుందాగా నిండుగా జరిగింది. ఆర్భాటాలు ఆడంబరాలు, వెగటుకలిగించే స్వాగత సత్కారాలూ లేవు. ఓబులురెడ్డిగారు వాకాడు సంస్థలనుచూచి బాగా 'ఇంప్రెస్' అయినట్లున్నారు.

—కొరవ 11 వ పేజీలో


### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
### అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్రాంచి - కోవూరు.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో రైతుమహాశయులకు అనుకూలముగా వుండేందుకుగాను మా బ్యాంకు పనివేళలలో ఈ క్రింది విధముగా తే 2—1—1976 ది నుండి మార్పు చేయడమైనది.

— పనిచేయు వేళలు —

సోమవారం నుండి శుక్రవారం వరకు

ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు

శనివారం

ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు

బ్రాంచి మేనేజరు.


## మాటకచేరి

# సరిగ్గా నలభయ్యేళ్ళక్రితం

### —జి. కాం. భవనానికి పునాదిరాయి
### —ట్రంక్ టెలిఫోన్ ప్రారంభం

వెళ్ళిపోతున్న 1975కు వీడ్కోలు చెప్తూ-మనం చెప్పినా చెప్పకపోయినా దానిపాటికది వెళ్ళిపోతుందనుకోండి- ఈ సంవత్సరంతో నాలుగు దశాబ్దాలు పూర్తిచేసుకొన్న రెండు మరిచిపోతగని సంగతులను గమనం చేసుకొందాం-

ఇంతదాకా మనం కళ్ళుబాదరాకకి నోచుకోనని నెల్లూరు జిల్లా కాంగ్రెసుభవనానికి పునాదిరాయివడి రేపు 28 తేదికి సరిగ్గా నలభయ్యేళ్ళు. ఆ పునాదిరాయివడే నాటికి కాంగ్రెసుకు యాభయ్యేళ్ళు 1935 డిసెంబరు 28తేదీన జిల్లా అంతటా ఉత్సాహంతో, అవధులెరగని ఆనందంతో కాంగ్రెసు స్వర్ణోత్సవాలు జరిగాయి. ఒక్క నెల్లూరు తాలూకాలోనే 24 ఊళ్ళలో ఈ ఉత్సవాలు జరిగినట్లు ఆ నాటి 'జమీన్ రైతు' అందనా!

నెల్లూరులో తిప్పరాజువారి సత్రంవద్ద తూములూరు శివరామయ్యగారు కాంగ్రెసు పతాకాన్ని ఎగరేసి, ఉపన్యసించారు. ఆ సాయంకాలమే జి.కాం. భవనానికి శంకుస్థాపన. పొగతోటలో, ప్రస్తుతం కె. వి. ఆర్. పెట్రోలు వగైరాలున్న ప్రాంతంలో, 'కాంగ్రెస్ పార్టీ హాలు'కు ఆముంచర్ల సుబ్బకృష్ణారావుగారు పునాదిరాయివేశారు. అప్పట్లో ఆప్రాంతానికి 'గాంధీచౌక్'అని, తిప్పరాజువారి సత్రం ప్రాంతానికి 'లాల్ చౌక్' అనీ పేర్లుండేవి.

కాంగ్రెసు భవననిర్మాణానికిగాను జిల్లా కాంగ్రెసునాయకులు రు 1176లు వసూలు చేశారట; మరొక రు 395ల వాగ్దానాలుండినాయట. గాంధిచౌక్‌లో కుంపట్ల సూర్యభగవాన్లనే ఆయనవద్ద రు 1525లకు ఖాళీ స్థలాన్ని కొనుగోలుచేసి శంకుస్థాపన జరిపించారు.

ఆనాటి శంకుస్థాపన కార్యక్రమాన్ని 1936 జనవరి 10 తేది 'జమీన్‌రైతు'-"కాంగ్రెసు స్వర్ణోత్సవ భవనము నిర్మించుటకు ద్రవ్యము వసూలుచేయబడెను గాంధి చౌకులో రు 1525లకు స్థలము కొనబడి స్వర్ణోత్సవ దినమున శ్రీయుత ఆముంచర్ల సుబ్బకృష్ణారావుగారిచే శంకుస్థాపన జరిగెను" అంటూ కుప్తంగా రిపోర్టు చేసింది.

ఈ కాంగ్రెసు పునాదిరాయి ఎంతగా పురిటినొప్పులనుభవించిందో తెలియడానికి మొత్తానికి దీనికి పుట్టోనే సంధికొట్టి నిగి మాత్రం స్పష్టమవుతూంది. 1937 అక్టోబరు 9 తేది 'సుబోధిని' పత్రికలో 'కాంగ్రెస్ బిల్డింగ్ ఫండ్, నెల్లూరు-కమిటీ వారి ఉదాసీనత' అనే శీర్షికతో ఒక

**గోపి**

'కాంగ్రెసు సేవకుడు' రాసిన ఈ జాబు చదివితే రెండేళ్ళకే ఆ భవనానికేగతి పట్టిందీ అర్థమవుతుంది-

"నెల్లూరులో కాంగ్రెసు కమిటీకి యిల్లు కట్టించుటకు తే 28-12-35 దీన శంకుస్థాపన గావించిన ప్రముఖులు ఏ. ఎస్. కృష్ణరావుగారు, అందుకుగాను నియమింపబడిన కమిటీవారు, కార్యదర్శులు ఏమి చేయుచున్నారో మరల తెలియరాదు. అందుకై చందా మొత్తము రు 1571లు వేయుండిరని, రు 1525లకు కుంపటి సూర్యభగవాన్లగారి వద్ద పొగాకు తోటలో స్థలముకొని, వారికి రు 1096లు చెల్లించినారని, మిగత చెల్లించలేదని, చందాలు వేసిన వారివద్దనుండి యింకను రు 395లు వసూలు కావలసి యున్నదని తెలుపబడినదేగాని వసూలు చేయుటకు యత్నములేమైన జరిగినను యీకమిటీవారిచేత అశ్రద్ధ చేయుట గౌరవదాయకముగాలేదు. కమిటీ మీటింగును సమావేశపరచి ఆలోచించుటకై కార్యదర్శులు ఉదాసీనులైయుండుట పాడిగాదు. పూనిన పని నెరవేర్చలేకనట్లో, నెరవేర్చుటకు లేశమైన శ్రమను గైకొనక పోయినట్లో, ఈ కమిటీవారు తీరని అపకీర్తిపాలగుచున్నారు.

-కొరవ 8 వ పేజీలో


## Grand Reduction Sale

**10—12—75 TO 20—1—76**

# Chellarams

Kapu Street — NELLORE.

New Year Greetings

New Stocks Arrived

for

NEW YEAR & PONGAL

★

SRI NAVEEN VASTRALAYA

TRUNK ROAD - NELLORE.

PHONE : 838

# నెల్లూరు వచ్చిపోయిన విశేషాలు

## రఘునాథరెడ్డి

కేంద్రమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి 24 తేది మధ్యాహ్నం వచ్చి, 25 ఉదయం వెళ్ళారు–హడావుడిగా. ఏదో సాంతవని మీద వచ్చినట్టున్నారు

ఏపనిమీద వచ్చినా పట్టాల పంపకం అనే రెడీమేడ్ ప్రభుత్వ కార్యక్రమం తప్పదుగదా మంత్రులకు? 24 సాయంకాలం జి.వి. హాల్లో వర్ణాంతర దంపతులకు, ఖలీహవర్గాలకు మంత్రి పట్టాలు వంది పెట్టారట మేగోరె అధ్యక్షించారట; సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ కె. మాధవరావు, స్టేట్‌బ్యాంకు బొన్‌ద్రాంది పిఆెంటు శ్రీ ఎ. శ్రీనివాసులు ప్రసంగించారట–అన్నీ 'ట'చారాలే! మర్నాడు అందింది మాకు వర్తమానం!

## ముఖ్యమంత్రి పటం

వెంగళరావుగారి ముఖ్యమంత్రిత్వపు రెండేళ్ళసందర్భంగా సంబర్భాలో, ఆయన చిత్రపటాన్ని 21 తేది జి.వి. హాల్లో స్పీకరు శ్రీ కోటా ల దశరథరామారెడ్డి ఆవిష్కరించారు. సోమశిల, గండిపాళెం వగైరా ప్రాజెక్టులను తిట్టారు ప్రసంగించిన వెంగళరావును జి.వి. చేత్కా శ్రీ గోపాలకృష్ణారెడ్డి ప్రశంసించి, పారిశ్రామికరంగాన తిట్టాల్సిన్నది కావడాకి ఆయన పూనుకోవాలన్నారు. ఎమ్మెల్యే శ్రీ ఓరేపల్లి శ్రీ ఆర్. ఎల్. రెడ్డి తదితరులు వెంగళరావు పాటనాన్ని శ్లాఘించారు.

ఈ రెండేళ్ల పండుగల్లో ముఖ్యమంత్రి ఫోటోలు తిట్టాల్సొత్తంమీద దాదాపు 900 ఆవిష్కరింపబడ్డాయట రికార్డ్‌బ్రేక్‌కదూ?

## లా ఫలితాలు

వి. ఆర్. లా కాలేజి మొట్టమొదటి బ్యాచ్ మొదటిసంవత్సరపు పరీక్షలలో మంచిపలితాలే సాధించింది. ఎఫ్. ఎల్. పరీక్షకు 154 మంది హాజరుకాగా, 86 మంది పాసయ్యారు. 56 శాతమన్నమాట. వారిలో ఇద్దరికి ప్రథమశ్రేణులు, 29 మందికి సెకండ్‌క్లాసులు వచ్చాయి. మంచిదోషి!

## హిందీ మహాసభలు

ఆం.ప్ర. హిందీ ప్రచారసభవారు 13, 14 తేదుల్లో బొగోల్లో మహాసభలు జరిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు; రెండు రోజులు సభలూ హిందీ అభిమాన జనసమ్మర్దంగా జరిగాయి

మొదటిరోజు ప్రతినిధుల సమావేశం, దర్శనం, గోష్ఠులతర్వాత శ్రీ వేదుల శేషగిరిరావు హిందీలో అష్టావధానం చేశారు. ఈ సభ్యము ఫీట్‌ను హిందీకి ఎగుమతి చేస్తున్నారన్నమాట!

రెండవరోజు ఎం. ఎల్. సి శ్రీ వి. వి. కృష్ణారావు అధ్యక్షతన సభ; విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు వచ్చారు.

హిందీ ప్రచారసభ ముఖ్యులైన శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీ పావన్న గుప్త, శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తి తదితరులూ, ఎం. ఎల్. సి. శ్రీ సింగరాల రామకృష్ణయ్య ఉపన్యసించారు. హిందీ జీవర్ల సంఖ్య ఎక్కువ చేయండి; పీయచ్డు పెంచండి; రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక శాఖ స్థాపించండి–ఇవి కోరికలు.

మంత్రి కృష్ణారావుగారు తెలుగులో వ్రాసుకొచ్చిన హిందీ ప్రసంగంతో ప్రారంభించారు. తీర్మానాలు వగైరాను ఆమోదించి, హిందీపరీక్షల్లో జరుగుతున్న అక్రమాలను ప్రస్తావించారాయన. ముందు ఆ అక్రమాలను, బోగస్ సర్టిఫికేట్ల సంస్థలను సమూలంగా చెయ్యాలన్నారు. హిందీకొక ఎగ్జామినేషన్ బోర్డు పెట్టి, పరీక్షలను ఆధికారులతో సమన్వయం చేస్తే దానంతటదే పనిలో సెక్రటేరియట్లో ఒక హిందీ విభాగం పెట్టినా మంచిదని; హైదరాబాదులో హిందీ పి. జి. కేంద్రం ప్రారంభించడానికి అవకాశాలు పరిశీలించాలని మంత్రి అన్నారు.

దివర్న హిందీభాషా సేవకులకు మంత్రి శాలువాలు కప్పినారు.

## స్టేట్ బ్యాంకు సంబరం

స్టేట్ బ్యాంకు ఉద్యోగులు 18 తేది ఎన్. పి. శ్రీ బస్సాలీసింగు అధ్యక్షతన వార్షికోత్సవ సంబరాలు జరుపుకున్నారు. వి. ఆర్. కాలేజి కార్యదర్శి శ్రీ ఎం. వట్టాల రామిరెడ్డి, హైదరాబాదు స్టాఫ్ ఆఫీసరు శ్రీ పి. రాజేశ్వరరావు ప్రసంగించారు. బ్యాంకు ఏజెంటు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం స్వాగతించారు.

సభానంతరం నాటికలు, ఏకపాత్రాభినయాది ఉల్లాస కార్యక్రమాలు వసంతుగా జరిగాయి.

## కొత్త చర్చి

పత్తేవాడపేటలోని దెబ్బయ్యేళ్ళనాటి సైబ్ లంతోని దర్శిని పడగొట్టి, రెండున్నర లక్షలతో అందంగా, హాం దా గా కొత్తదర్శి కట్టించారు. 24 తేది బిషప్ శ్రీ పి సి. బాంస్వామి కొత్తదర్శిని క్రిస్మస్ కానుకగా ప్రారంభించారు.

## కోవూరు హత్య త్రోసివేశారు

కోవూరులో పుచ్చలవల్లి వెంకటరెడ్డి (60)ని సివిపాయదల తగాదాల వైషమ్యాల కారణంగా జూలై 2 తేది వల్లిపాటి వెంకయ్య హత్య చేశాడన్న నేరాన్ని అడిషనల్ జిల్లా జడ్జి శ్రీ జె. నరసింహారావు కొట్టివేశారు.

ప్రాసిక్యూషనుతరు అడిషనల్ పి. పి. శ్రీ సి. సంజీవరావు, ముద్దాయికి శ్రీ వి. అనంతరాములు వాదించారు.

–కాలమ 7 వ పేజీలో

National నిప్పో

లీక్-ప్రూఫ్ బ్యాటరీలు

చిరకాలపు మన్నికతో కూడిన సాటిలేని శక్తిగలవి

నిప్పో హైపర్ మరియు హై-టాప్ బ్యాటరీలలో ఎలక్ట్రోలిటిక్ మేంగనీస్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది బ్యాటరీయొక్క శక్తిని, మన్నికను అధికం చేస్తుంది. అంతేగాకుండా బ్యాటరీ దానంతటదే శక్తిని పోగొట్టుకోవడాన్ని తగ్గిస్తుంది.

మెటల్ జాకెట్‌వలన రక్షణ

పేటెంట్ చేయబడిన లీక్‌ప్రూఫ్ నిర్మాణంగల నిప్పో బ్యాటరీలు లోపల వినైల్ కేసింగ్ గలిగి మెటల్ జాకెట్‌తో నిర్మింపబడ్డాయి. దీనివలన మీ ఉపకరణములకు హాని చేసే తేమ, లీకేజ్ నిరోధింపబడుతుంది.




everest/939a/NL-11

జపాన్ దేశపు నేషనల్ వారి సాంకేతిక విజ్ఞానంతో

ఇండో నేషనల్ లిమిటెడ్ హరిదే వద్దారు చేయబడినవి

(6 వ పేజి తరువాయి)

## అనిత

—సినిమాతారగారు; సినిమాహాలు సినిమారాదిర్శ్నే అందంగా, నాణ్యంగావుంది. వి. వ. అతిథిగృహం ఎదాళం చిన్న సుబ్బమ్మ సోదరులు నిర్మించిన అనిత థియేటరుకు 18 తేది నటుడు శోభన్‌బాబు రిబ్బను కత్తిరించారు; నటి ప్రభ తెరను ఆవిష్కరించింది. కలెక్టరు శ్రీ అర్జునరావు అధ్యక్షించారు. ఆర్. డి. ఓ. శ్రీ ఆర్. రామచంద్ర మొమెంటోలు యిచ్చారు.

ఇది నెల్లూరికి 14వ సినిమాహాలు, ఇంకా మూడ్నాలుగు రాబోతున్నాయి!

## సాహిత్యతిరునాళ్ళు

"లలితకళా భారతి"యువ 27 తేది నుంచి టౌనుహాల్లో నాటక సాహిత్య తిరునాళ్ళతో 'మనయింటి పండుగలు' జరుప బోతున్నారు. తొలిరోజు పుట్టపర్తి నారాయణాచార్యులు 'వసుచరిత్ర'ను గూర్చి ప్రసంగిస్తారు; తర్వాత పొన్నాల రామసుబ్బారెడ్డి 'చిత్రనళీయ' నాటకం. 28 తేది—ప్రొద్దుటూరు రాజన్న కవి 'మనుచరిత్ర'నుగూర్చి; 29 తేది – ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 'పాండురంగ మాహాత్మ్యము'గూర్చి; 30—బండ్ల వెంకటరమణయ్య 'పారిజాతాపహరణము'మీద; 31—అనంతపురం—డాక్టరు టి కోటేశ్వరరావు 'ఆముక్తమాల్యద' మీద; 1 తేది—కందుకూరు వై. శ్రీనివాసరావు 'విజయవిలాసం' గూర్చి; 2 తేది–మరుపూరు కోదండరామరెడ్డి 'కళాపూర్ణోదయం'గూర్చి ప్రసంగిస్తారు. ప్రతిరోజు సభానంతరం నాటకాలుంటాయి.

2 తేది సుబ్బన్న అవధానం; తర్వాత వి. ఎజా. రెడ్డికి సన్మానం.

## ఫోటోగ్రఫీ ఘనత

జరగాడ వశువుల డాక్టరు—శ్రీ కె. రమణారెడ్డి తీసిన ఒక ఫోటో 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీవారు జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎన్నికయింది. ఆ బొమ్మ 'మేకింగ్‌లటర్ ప్లెస్' అనే ప్రకృతికి సంబంధించిన కలర్ స్లయిడ్. పెద్దఎత్తున జరిగే ఈ పోటీలకు ఎన్నికకావడమే మనకు రమణారెడ్డికి మా అభినందనలు; బహుమతివస్తే బహుధా అభినందనలు.

అవును–నవ రేమురక్లబ్ ఏమైంది? నిద్రపోతూందా?

## వేదం జయంతి

వేదం వేంకటరాయశాస్త్రి 122 జయంతి సర్వతూన సమాజాధ్వర్యంలో 22 తేది జరిగింది. వేద సంస్కృత కళాశాలాచార్యుడు శ్రీ చిలకపాటి శ్రీనివాసాచార్యులు అధ్యక్షించి, వేదంవారి వైదుష్యాన్ని రేఖామాత్రంగా చిత్రించారు. మద్రాసు వివేకానంద కళాశాల మాజీ ఆంధ్ర శాఖాధ్యక్షుడు, నెల్లూరీయుడు శ్రీ నేలటూరు భక్తవత్సలం వేదంవారి వ్యాఖ్యాన ప్రతిభను గూర్చి కూలంకషంగా ముచ్చటించారు.


# శ్రీ బెజవాడ వెంకటకృష్ణారెడ్డి మెమోరియల్ టోర్నమెంట్సు

బుచ్చిరెడ్డిపాళెం (నెల్లూరుజిల్లా).

## అఫిలియేటెడ్ టు ఆంధ్ర కబడి (చెడుగుడు) అసోసియేషన్

ఆర్యా! 1976 సం|| జనవరి 5, 6, 7 8 తేదీలలో బుచ్చిరెడ్డిపాళెంలో అఖిలభారత స్థాయిలో చెడుగుడు పోటీలు (నాకౌట్ కం లీగ్ పద్ధతిలో) నిర్వహించబడును.

పై పోటీలలో పాల్గొనువారు తమ టీము ఎంట్రీలను టోర్నమెంట్సు సెక్రటరీకి డిసెంబరు 31వ తేదీలోపల రు 10-00 ప్రవేశ రుసుముతో పంపవలసినది.

పై పోటీలలో WINNERS, RUNNERS లను ఈ క్రింది నాల్గుటీములతో కలిపి 6 లీగ్ పద్ధతిలో నిర్వహింపబడును.

(1) R. T. R. C. క్రిష్ణా
(2) R. T. R. C. గుంటూరు
(3) S. C. Rly. విజయవాడ
(4) C. R. K. Memorial పడమటిలంక


బహుమతులు: మొదటి బహుమతి: రూ 600, రెండవ బహుమతి: రూ. 450, మూడవ బహుమతి. రూ. 350 లు, నాలుగవ బహుమతి: రూ. 250, ఐదవబహుమతి: రూ. 150 లు, ఆరవ బహుమతి: రూ. 100 లు.

ఉచిత భోజన, నివాస వసతులు గలవు

నిర్వాహకులు: బంధుమిత్రులు.



# సింగర్ – మెరిట్ కుట్టుమిషన్లు



బాబు ఎలక్ట్రానిక్స్

PHONE 1212

కాపువీధి – నెల్లూరు.



## నెల్లూరు జిల్లా లారీ యజమానుల సంఘం

### తే 1-1-1976 ది నుండి సీరియల్ పునఃప్రారంభం

లారీ రవాణా వ్యాపారంలో సీరియల్ విధానము, లారీ యజమానుల ప్రతిష్ఠను పెంచడమేకాకుండా వారి ప్రయోజనాలను కాపాడిన విషయం అందరికీ సువిదితమే, కొన్ని విభేదాల కారణంగా గత రెండు నెలలుగా సీరియల్ విధానము భగ్నంకావడంవలన లారీయజమానులు కష్టనష్టాలకు గురియయ్యారు.


మా సంఘ శ్రేయోభిలాషుల కృషిఫలితంగా లారీ యజమానులలో నెలకొనిన తాత్కాలిక విభేదాలు సమసిపోయి, తే 24—12—75 దిన జరిగిన జిల్లా లారీ యజమానుల సర్వసభ్య సమావేశంలో సీరియల్‌ను పునరుద్ధరించుటకు ఏకగ్రీవ నిర్ణయం గైకొనబడినందుకు మా సంతోషాన్ని ప్రకటిస్తున్నాము.

ఈ పర్యాయం లారీ యజమానులు, వాణిజ్యమండలి, సప్లయర్స్, లారీ కార్మికులు అందరి పరస్పర అవగాహనతో సీరియల్ విధానము జనవరి 1 తేది నుండి పునఃప్రారంభం కావడం నెల్లూరుమండలంలో లారీ రవాణా వ్యాపారానికి శుభోదయం. కావున సంఘ సభ్యులందరు యీ కృషికి దోహదమొసగి పై నూతన పథకం జయప్రదమగుటకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

భవదీయ,
టి. కృష్ణారెడ్డి.
అధ్యక్షుడు.



## నెల్లూరు దర్గామిట్టలో ఆవిర్భవించనున్న శ్రీ రాధాకృష్ణ మందిరాల నమూనాదృశ్యం



### హరేకృష్ణ ఉత్సవములు

## ఆహ్వానము

ప్రపంచమునందలి అన్నిప్రాంతములలోని పెద్దలు, పిన్నలు, ధనికులు, పేదలు, విద్యావంతులు, పామరుల మనస్సులను కృష్ణపరమాత్మపై మరలించిన హరేకృష్ణ ఉద్యమ సంస్థాపనాచార్యులు – ఇంతవరకు అమెరికా, ఆస్ట్రేలియా, మున్నగు దేశాలలో 108 శ్రీ రాధాకృష్ణ మందిరములు స్థాపించిన మహనీయులు—

పూజ్యపాద

### శ్రీ ఏ సి. భక్తివేదాంతస్వామి ప్రభుపాద

తమ అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, ఆఫ్రికా శిష్యులతో నెల్లూరుకు విచ్చేయుచున్నారు.

4—1—1976 ఆదివారం ఉదయం 10-30 గంటలకు దర్గామిట్టలో

వదాన్య శ్రీమతి రేబాల సుజాతమ్మగారు

ఇచ్చిన సువిశాల స్థలంలో

### శ్రీ రాధాకృష్ణ భజన మందిరమునకు

శంకుస్థాపన గావింతురు.

జనవరి 4, 5, 6, 7 తేదులలో నెల్లూరు టవునుహాలు ఆవరణములో రోజూ సా॥ 6-30 నుండి శ్రీ ప్రభుపాదస్వామివారి ఉపన్యాసములు, భజనలు, సంకీర్తనలు, తరువాత ఫిలిం ప్రదర్శనలు వుండును. తామెల్లరు విచ్చేయ ప్రార్థన.

—శ్రీ రాధాకృష్ణ కాన్ఫెరెన్స్ కమిటీ, నెల్లూరు.

### నెల్లూరు సబ్‌కోర్టులో

ఇ. పి 52/74 ఓ. ఎస్. 37/69

టీవెళ్ళ దినవెంకటేశ్వర్లు —డి.హో.

1) తిరుమూరు బానకిరామరెడ్డి. 2) అనుమాలరెడ్డి లక్ష్మీకాంతమ్మ. 3) అనుమాల రెడ్డి శీతారామయ్య —జె డిలు

—వేలంప్రకటన—

పై నెంబరు డిక్రీవాకీగాను జప్తిమెంటు చెయ్యబడిన ఈ క్రింది షెడ్యూలు దావాలా స్థిరాస్తి తే 19-1-76 దిన పై కోర్టువారి ఎదుట బహిరంగముగా యాలం వేయబడును. సదరు ఆస్తిని కొనదలచిన వారు పై తెలిపిన జరుగు యాలమందు పాల్గొనవచ్చును.

—షెడ్యూలు—

నెల్లూరుజిల్లా నెల్లూరుతాలూకా ముత్తుకూరు సబ్‌రిజిస్ట్రేషన్‌లో చేరిన పట్టా నెం. 41 రు స. నెం. 481-ఎ రు లోని యం 2-80ట్లులో యం 1-40ట్లుకు హద్దులు: [తూ] సర్వే నెం 481 బి లోని భూమి [ద] సర్వే నెం. 482 లోని భూమి [ప] డొంక [ఉ] సర్వే నెం. 481 ఎ లోని కొరవభూమి ఈ హద్దులలోని యం1-40ట్లు అందులో 64½ అంకణముల తింకురేకుల హాలు 3½ అంకణముల మిద్దె హాలు, 2 అంకణముల సిమెంటు అరుగు షెడ్డు, 250 అంకణముల ఖాళీస్థలము, చుట్టూ కాంపౌండుగోడలు. కలిగి ఈ యావదాస్తి ముక్తి మహలు షాప్ శ్రీ లా లా శీ నా కీ స్ అను పేరుతో వ్యవహరించబడు సినిమా హాలు, అందులోని ఎలక్ట్రిక్ ఫిట్టింగ్స్, సదరు సినిమాహాలుకు సంబంధించిన ఎక్విప్‌మెంటు.

డిహో: వాల్యుయేషన్ రు 50000-00లు

అమీనా వాల్యుయేషన్ రు 52000-00లు

ఈ ఆస్తిపైన ఎస్. అహమ్మద్‌ఖాన్ అండ్ సన్సు వారికి గల రు 40000-00లు ప్యారీన ఆడమానముకకు లోబడి యాలం వేయబడును

—కె. వి. సత్యారావు, అడ్వొకేటు

# శివారెడ్డి పద్యాలు

### షష్ఠిపూర్తి

శివారెడ్డనే! విన్నాను నీ షష్ఠి
పూర్తి వైభవాన్ని పూజలు
పల్లు పుంకరించె, పరిల్లు నూరేళ్ల
పాటు, నీ పేరు లోటుపాటు

అడదాకున్న ఆశిస్సులను నీకు
అందజేయుడంచ, హైదరాబాదు
క్లబ్బుచేయు నాటగాడు గిట్టదు, దాంతో
మానుకన్న ప్రాయమాలి రాల.

### ముఖ్యమంత్రి

అడుగలేదు చెయల, అపాత్సై పెండాడు
వేతనాలు స్కేల్సు పెంగ్లరావు,
యింతదబ్బులిచ్చి ఏమాట్నదాదాల్నో
దిక్కుతోచదం దిగులగుంది!

చెయ్యిదంచుకుంటె చేసిపారేస్తాడు
ముందువెనుకలేదు ముఖ్యమంత్రి
జలగమెంగళరావు నిలువెల్ల బంగారు,
మనసు వెన్నముద్ద మనకు పెద్ద!

పెంచినారు స్కేల్లు, పెరిగాయి అయ్యోర్ల
వొక్క చెక్క తిండి దుక్కవయ్యె
బలిసిపొయ్యి పిల్లు బళ్లల్లోగూర్చోని
తూగుతారు చదువు ఆగిపోద్ది!

### పితృదేవోభవ

పాతికేళ్ళక్రితము పరలోకగతుడవై
కన్నుమూసె నన్ను కన్నతండ్రి
కష్టతీరి మున్న కనిపించి స్వప్నంలో
మరుక్షణంలో కరిగి మాయమయ్యె!

దేవదేవుడేలా దేవదమ్మిడిలేక
పిలవలేక నిన్ను విస్మరించ,
సావకాశముంటె సంక్రాంతి పండక్కు
పిండమేస్త నీకు ప్రీతిజేస్త!

దాకినావు, నాకు చదువుచెప్పించావు
పెద్దజేసినావు పెంచినావు,
పండుకాయ చెట్టు ఫలితానికొచ్చింది
అంతరించిపోతె యింతలోనె!

కన్నవారికన్నమిన్న దైవములేదు,
ఆకకన్న చెడ్డ అవనిలేదు;
చావులేదు పేద సంసారమునకన్న,
నికికన్న వ్రతము నిష్ఠలేదు.

### ఏసుప్రభువు

పరులకొరకు సిలువపడ్డావు అపనింద
మోసినావు, తండ్రి ఏసుప్రభువ!
అమరజీవి నీవు ఆత్మబంధువునీవు
దేవలోకమునకు త్రోవయావు.

అతిపవిత్రమైంది అయ్య! నీదౌగాథ
పతితమానవాళి పట్టగామ్మ
వెలుగులోకమునకు వెలసెంది యీ క్రీస్తు
మస్సు, స్వీకరించు మానమస్సు!

—

### మాటకచేరి

(రెవ పేజి కొరవ)

తేసుకొని మొండిగోడలుగా నిల్చిపోవడం, సదరు కాంగ్రెసు గృహం సకల జంతుజాలానికీ నిలయంకావడం-అదంతా వేరే కథ. ఇదంతా ఇప్పుడెందుకయ్యా అంటే, ఇదేదో మనకాంగ్రెసీయులకు కొత్త ఉత్సాహాన్నిస్తుందనికాని, కార్యోన్ముఖులను చేస్తుందనికాదు. అంతటి దురాశ ఈ కాలమిన్నుకులేదు. పదికొండుయేళ్ళ తర్వాత ఏవో త్రవ్వకాల్లో కొన్ని రాళ్ళు రప్పలు బయటపడ్తాయి; కొన్నిశిధిలశకలాలు కనుదగుల్తాయి. అవి మన జిల్లాకాంగ్రెసుభవన సుప్రాస్తికాలని భవిష్యత్ పరిశోధకుడికి సులభంగా తెలిసేందుకు మాత్రమే ఈ సొద!

• • •

నలభయ్యేళ్ళనాటి ముచ్చట మరొకటి—

మన నెల్లూరికి ట్రంకాల్ సౌకర్యమంటూ వేర్పడి యిప్పటికి నలభయ్యేళ్ళయింది. 1935 మార్చి 1 తేది మన ట్రంక్ టెలిఫోన్ కనెక్షనుకు ప్రారంభోత్సవం జరిగింది అనాటి టెలిగ్రాఫ్‌ల సూపరింటెండింగ్ ఇంజనీరు బి. సుందరం అయ్యర్ రిబ్బను కత్తిరించాడు.

మొట్టమొదట ట్రంకాల్ బుక్‌చేసి మాట్లాడినవారు పత్రికావిలేఖరులే! అనాటి 'మెయిల్' విలేఖరి టి. వి. వైద్యనాథయ్యర్ మద్రాసు మెయిల్ ఆఫీసుకు బుక్‌చేశారు; అనాటి ఈనాటి 'ఆంధ్రపత్రిక' విలేఖరి కొండా ఆదిశేషయ్య మద్రాసు 'ఆంధ్రపత్రిక' కార్యాలయంలో సబ్‌ఎడిటర్ నీలంరాజు వెంకటశేషయ్యతో మాట్లాడాడు క్లీగా - అదన్నమాట మొదలు!

మార్చి 2 తేది 'సుబోధిని' పత్రిక యిట్లా రాసింది—

"ఈ మార్చినెల 1 తేదిన ఉదయము నెల్లూరులో టెలిగ్రాఫిక్ ఇంజినీరింగ్ సూపర్‌వైజరుగారైన శ్రీయుత బి. సుందరంఅయ్యర్‌గారు టెలిగ్రాఫిక్ ఆఫీసులో ట్రంక్ టెలిఫోనుతో నెల్లూరుకు సంబంధమును ఏర్పాటుజేయుట ప్రారంభమును జేసిరి. పత్రికా విలేకరులు శ్రీయుతులు టి. వి. వైద్యనాథయ్యర్‌గారు, కొండా ఆదిశేషయ్యగారును చెన్నపురిలోని తమ పత్రికాధిపతులతో సంభాషించిరి. ఇకమీదట నెల్లూరివారు అవసరమైనపుడు టెలిగ్రాఫిక్ ఆఫీసుకు వెళ్ళి నేరుగా ఏ ముఖ్య పట్టణములోని వారితోనైనను సంభాషించవచ్చును, వారితో మాట్లాడుటకు అవకాశము నెల్లూరివారికియ్యబడినది. మూడు నిముషములకు ఛార్జి యింతయని నిర్ణయింపబడును. అవల ప్రతినిముషమునకు ఇంతయని యుండును. ప్రారంభదశ దాటిన తోడనే ఛార్జిని నిర్ణయించెదరు".

నలభయ్యేళ్ళలో ఈ ట్రంక్‌బుకింగ్ ఎంతగా పెరిగిపోయిందంటే, ఇప్పుడు రోజుకు హెచ్చుతక్కువ రెండువేల కాల్స్ బుక్కవుతున్నాయి ఒక్క నెల్లూరులోనే. దినానికి ఉరామరిగ్గా 350 కాల్స్ వస్తున్నాయి నెల్లూరికి.

మరి ట్రంకాల్ బాధలంటారా— అదామాషాలో అవీ పెరుగుతూనే వున్నాయి కదా!

• • •

మన నెల్లూరు ఆనకట్టకు 1975 కి వందేళ్లు నిండాయి. సర్‌ఆర్థర్‌కాటన్ పుణ్యమాలని పెన్నమీద ఆనకట్ట నిర్మాణం 1855 ప్రాంతాలకే పూర్తయినా, మళ్ళీదాని పాడిగింపు, మరమ్మత్తులు జరిగి, ఈనాటి రూపాన్ని సంతరించుకొన్నది 1875 లోనే. వందేళ్ళ పెన్న ఆనకట్టకు శతవందనాలు చెల్లించుకొంటూ, దాని పుట్టుపూర్వోత్తరాల చరిత్ర... ఇప్పుడు కాదు; తీరిగ్గా మరోసారి.

—ఇది నలభయ్యేళ్ళనాటి మన జి. కాం. భవన నిర్మాణ ప్రయత్నారంభగాథ.

దాలాకాలంతర్వాత ఆ స్థలం అమ్మివేసి, శంకరాగ్రహారంలో కొత్త స్థలం సేకరించి గోడలులేపడం, అవి మొండి

మరియు లేనిపోని ఆశలను కల్పించి ఆర్భాటములు చేసినందున, అందుకు తోడ్పడినవారెల్లరు నగుబాట్లకు లోనగుచున్నారు. గాన ఆరంభమున చూపిన ఉత్సాహమును మరువక, కార్యమును సాధించి తమ విధ్యుక్తధర్మమును సంపూర్ణము కావింపవలెనని ప్రార్థించు—

కాంగ్రెసుసేవకుడు"




పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందచేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాలని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. పొసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఏదిగి, అధికరాలుబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని రుజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరిపంట

| వేసిన పోషక పదార్థాలు | ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు) | ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ. | ఎకరాకు రాబడి రూ. |
|---|---|---|---|
| 50 కిలోల నత్రజని | 20 | 1080 | 1500 |
| 50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం | 29 | 1255 | 2175 |
| 50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్ | 32 | 1305 | 2400 |


పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లైయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి.

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.

విజయ్ కాంప్లెక్స్‌లతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.

విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి.




విజయ్ ఎరువులను గూర్చి వివరంగా తెలుసుకోవాలంటే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి. తగిన సలహాలను, కరపత్రాలను ఉచితంగా మీకు అందజేస్తారు.
ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, కాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028




MFL-1074

# రాజధానిలో స్టూడియోలు-ప్రభుత్వంతో హీరోలవిభేదాలు?

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో అక్కినేని నాగేశ్వరరావు నిర్మిస్తున్న అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మాణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతూ, జనవరినాటికి ప్రారంభోత్సవం జరుపుకొనేందుకు వురకలు వేస్తున్న వ్యక్తికీ, నవంబరులో ఆరంభం అవుతుందనుకున్న పద్మశ్రీ ఎన్. టి. రామారావు స్టూడియో ప్రారంభ కార్యక్రమం ఉగాదినాటికి వాయిదాపడటానికి కారణం ఒక్క భారీవర్షాలుమాత్రమే కావని, రాష్ట్ర ప్రభుత్వం సినీమల పంపకం విషయంలో ప్రదర్శిస్తున్న ఉదాసీనభావమే యిందుకు ముఖ్యకారణమనీ యిక్కడి రాజకీయ, సినీ వర్గాలవారు విశ్వసనీయంగా చెప్పుకొంటున్నారు.

ప్రభుత్వం 80 శాతంవరకు యీ స్టూడియోల నిర్మాణానికి అప్పుగా యివ్వటానికి సిద్ధపడి, తదనుగుణమైన ప్రకటనలుచేసి, పెద్దహీరోలిద్దరినీ స్టూడియోల నిర్మాణానికి పురికొల్పినప్పటికీ, అంతటితో ఎవరి సంబరమూ ముగియలేదు. తీరా కార్యరంగంలోకి అడుగుపెట్టేసరికి, ప్రభుత్వానికి ఎన్నోరకాల సాంకేతిక చిక్కులు ఎదురవటంతో, తాము హీరోలకు యివ్వదలచుకొన్న ధనానికి, వారివారి వ్యక్తిగతమైన ఆస్తులను తనఖాగా పెట్టించుకోవలసి వుంటుందని ప్రకటించారు. ఈ ప్రకటనకు శ్రీ నాగేశ్వరరావు ఏం జవాబిచ్చారో తెలియదుగాని, రామారావుమాత్రం కించిత్తు వ్యగ్రుడై, యిది తనకు సమ్మతంకాదనీ, తన డబ్బుతోనే స్టూడియో నిర్మాణం చేస్తాననీ నిశ్చయించారని తెలుస్తున్నది.

### హైదరాబాదు నుండి

ఏమయినా, ఈయిద్దరు కథానాయకులు ఇటీవలనే ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును సంయుక్తంగా కలియటం అన్నది సాధారణమైన విషయంగాదనీ, యీ సమావేశం దాటున ఎన్నోసమస్యలు నిలిచిపోయాయనీ తెలుస్తున్నది. అయితే, యీ సమావేశం అనంతరం సమస్యలు తీరాయా? లేదా? అన్నది ఎవరూ ప్రకటించలేదు.

ప్రభుత్వంకూడా యీ వ్యవహారంలో కొంత ఔదార్యం ప్రకటించాలి సాంకేతికంగా ప్రభుత్వ యంత్రాంగ కార్యక్రమాల దృష్ట్యా ఎన్ని యిబ్బందులున్నా, ఒక పెద్ద పరిశ్రమను మదరాసు నుండి హైదరాబాదుకు తరలించే ప్రయత్నంలో, కొంత త్యాగంచేయక తప్పదు. మరీ పట్టుపడితే, నష్టం ఏంలేదుగాని, అనుకొన్న కార్యక్రమాలు జరగవు, ఆశించిన ఫలితాలు లభించవు!

---

# ఈసారి పద్మశ్రీ?

1975 వెళ్ళిపోతూ, కొత్తసంవత్సరంలో కాలచక్రం అడుగెడుతున్న యీ సమయంలో - 'రిపబ్లిక్ డే' నాడు ప్రకటించబోయే 'పద్మశ్రీ'లు ఈసారి ఎవరెవరిని వరిస్తాయోనన్న సందేహం ప్రశ్నమను ఆవహిస్తుంది. గతసంవత్సరం యీ 'పద్మశ్రీ' బిరుదులకు ఎందరో అర్హులు దొరికినా, వారందరికీ ప్రభుత్వంవారు రిక్తహస్తం చూపటంతో, వారందరి ఆశలు యీ సంవత్సరం పునరుద్ధరింపబడ్డాయి.

అటువారిలో ముఖ్యంగా వినవచ్చేవి రెండేరెండుపేర్లు. ఒకటి- కళాభినేత్రి వాణిశ్రీ; రెండు - కళాభారతి జమున. వాణిశ్రీ బహుశా తన ప్రాబల్యం, తన ఔన్నత్యం గుర్తుచేసుకొనేందుకు, ఆమధ్యన హైదరాబాదులో భారీ సన్మానాన్ని అందుకోవటం; తదుపరి అక్కడక్కడా "రిమైండర్స్"గా చిల్లర మల్లర సన్మానాలు అందుకొంటున్నది. ప్రభుత్వం దృష్టిని ఆకర్షించటానికి యీ సన్మానాలుచాలవా?

అట్లాగే కళాభారతి జమునకూడా తెలుగుతెరమీద వెలుగులు తగ్గి, రిటైర్‌మెంట్ అనే మబ్బుల్లోకి వెళ్ళిపోతున్న (వెళ్ళిందా?) తరుణం యిది. దానికితోడు హైదరాబాదులో మకాం పెట్టుకొంది. అడపా దడపా గవర్నమెంటు సభలకు వెళుతూనేవుంది. దీనికితోడు సంగీతనాటక అకాడెమీ సభ్యురాలుగా, జనవరి 26న 'నటవిభావరి' (స్టార్‌నైట్) కార్యక్రమం నిర్వహించి, నాటకశాలలకు చేయూతనివ్వనున్నది. ఈ కార్యక్రమంతో ఆవిడకూడా 'ఫోకస్'లోకి వచ్చిందా?

పెద్దదరాతప్ప మరెవ్వరూ కనుపించరు యీ సంవత్సరానికి భానుమతిగారికి మొదటనే పద్మశ్రీ యిచ్చారు; ఈమధ్య 'కళాప్రపూర్ణ' యిచ్చారు. ఆవిడ పేచీలేదు. సావిత్రిని జనం మరచిపోయారు-ప్రభుత్వం కూడా ఆవిడను గుర్తించే పరిస్థితులు ఏమీ లేవు. రెండు ఊర్వశి బహుమతులు పొందిన ఊర్వశి శారదకూడా వ్యవసాయంలో అడుగెట్టింది. విజయనిర్మలకు ఆ స్థాయి వుందని ఎవరూ అనరు.

### •• 'జెమిని' ••

ఎటొచ్చీ ఆడవారిలో వాణిశ్రీ లేదా జమున మాత్రమే కనుపిస్తున్నారు. మగవారికి పద్మశ్రీ మీద ఆశలేదు. నాగేశ్వరరావు, రామారావులకు ఎట్లాగు వచ్చాయి గనుక, మిగిలిన నటులందరూ, ఏదోనెపం మీద ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తుతూ, ఎం. ఎల్. సి. స్థానాలకోసం చూస్తున్నారు? తమ చుట్టూ తిరిగే నటులందరూ, ఎందుకు తిరుగుతున్నారోకూడా ప్రభుత్వ పెద్దలకు తెలుసు. అందువల్ల, మగవారి సమస్య అసలు సమస్యేకాదు!

---

### జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 20-00 |
| 6 మాసములకు | రు 11-00 |
| అంతకు తక్కువకాలం పంపబడదు. | |
| విడిప్రతి | రు 00-40 |

# ఫిల్మ్‌ఫాన్స్ వేడుకలు-విశేషాలు

25 సంవత్సరాల ప్రాయం సంపాదించుకున్న ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్, రజతోత్సవంపాటు ఏటా జరుపుకొనే వార్షికోత్సవంకూడా గతవారంలో మూడురోజులపాటు విజయవాడలో జరుపుకొన్నది.

ఈ వుత్సవాలలో ఎన్నో విశేషాలున్నాయి ఉదాహరణకు-

★ ఏన్నోట్సుగా వుత్తమ సహాయనటుడుగా ఎన్నికైన శోభన్‌బాబు ఆ బహుమతిని తిరస్కరిస్తూ, యీ ఏడాది వుత్తమ కథానాయకునిగా ఎన్నికవుతూ యీ బహుమతిని ఆనందంగా అందుకోవటం!

★ అల్లూరి సీతారామరాజు చిత్రాన్ని నిర్మించిన కృష్ణ, విజయనిర్మల, హనుమంతరావుగారలు ఫిలింఫాన్స్‌వారి ప్రత్యేకమైన సన్మానాన్ని అందుకోవటం!

★ అందరూ సినిమాకు ఒక పవిత్రతను ఆపాదిస్తూ, యీ కళకు ఒకలక్ష్యం వుండాలని అంటున్న యీ రోజుల్లో, నటుడు నాగభూషణంమాత్రం సినిమాకు పవిత్రతలేదనీ, యిది కేవలం వ్యాపారమనీ, యిదొక వినోదసాధనమనీ ప్రసంగించటం!

### విజయవాడ రజతోత్సవాలు

* కుటుంబనియంత్రణ, భూసంస్కరణలను తిరస్కరించిన ఎన్. టి. ఆర్. చిత్రం తాతమ్మకల కథకు బహుమతి నివ్వటం నిరసిస్తూ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ప్రసంగించటం! (అదే వేదికమీద ఫిలిం అవార్డ్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఆసీనులు కావటం గమనార్హం. వారిమౌనం అర్ధాంగీకరమా?)

★ ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎవరెన్ని వ్యాఖ్యానాలుచేసినా వుగాదినాటికి విజయవాడవద్ద చినకాకాని ప్రాంతంలో తన స్టూడియోను ఆరంభించి తీరుతానని నటుడు కృష్ణ మరోసారి ప్రకటించటం!

★ మూడోరోజున వైభవోపేతంగా జరిగిన సభలో కళాకారులు, సాంకేతిక నిపుణులు పాల్గొని ముఖ్యఅతిథి శ్రీ రంగారెడ్డి వద్దనుంచి బహుమతులను అందుకొనటం

★ ఈసారిజరిగే నంది అవార్డ్స్ వుత్సవాలను విజయవాడలోనే జరుపగలమని సమాచారశాఖ మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రకటించటం!

★ ఉత్తమనటిగాఎన్నికైన వాణిశ్రీని, ఆనాటి సభకు ప్రత్యేక ఆహ్వానితురాలుగా విచ్చేసిన కళాభినేత్రి జమున ప్రత్యేకంగా అభినందించి షీల్డు అందచేయటం!

★ "పాడమని నన్నడుగవలెనా? పదుగురెదుట నేపాడనా!" అంటూ వాణిశ్రీ వేలాది ప్రేక్షకుల ఎదుట పాటపాడటం.

★ ఆహ్వానసంఘంవారు వాణిశ్రీకి యిద్దామనుకొన్న చీరను- ఆమె ఏరికోరి శోభన్‌బాబు చేతులమీదుగా అందుకోవటం.

★ స్వర్గం - నరకం చిత్రంతో తాను దక్కని దర్శకశ్రీమాత్రమేగాక, ఏస్థాయికి తీసిపోని నటుడినని నిరూపించుకున్న శ్రీ దాసరి, నారాయణరావు ఫినిషింగ్ ప్రసంగం-

-ఇట్లాంటివి వ్రాసుకుంటూ పోతే, ఆ మూడురోజుల్లో మనం కనిన, వినిన విశేషాలు చాలా వున్నాయి.

సాధారణంగా, ఫిలింఫాన్స్ అసోసియేషన్ కార్యక్రమాలు, నలుగురికి కేవలం అభిమానాల సంఘాలస్థాయికి పరిమితం అయ్యే ఈరోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ స్థానం అంతకంతె నూరురెట్లు పెరిగింది!

ఏటా తెలుగుదేశంలో ఏదోఒక పట్టణంలో జరిగే యీ వుత్సవాలను, బహుశా రజతోత్సవాలకూడా కలిసి వున్నందున యీ ఏడాది విజయవాడలో నిర్వహించారని అనుకొందాం. మూడురోజులపాటు జరిగిన సభలు దిగ్విజయంగా జరగటమేగాక, అవి సినిమావారి మనసుల్లోను, ప్రేక్షకుల హృదయాలలోను చెరగనిముద్రలువేశాయి. ఇంతఘనంగా జరిగే యీ సభలవెనుక,

—కొరకు 10 వ పేజీలో


శ్రీ పెంచలనరసింహ స్వామివారి దేవస్థానము

పెంచలకోన

## శాశ్వత నిత్యపూజలు

ఆస్తికమహాశయులారా!

నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, పెంచలకోనలో వేంచేసియుండు శ్రీ పెంచల నరసింహస్వామివారి క్షేత్రము క్షేత్రములలోకెల్ల అతిపవిత్రమైనదనియు మహిమాన్వితమైనదనియు ప్రతీతి. శ్రీ స్వామివారు "పిలిచిన పలికెడు దైవము" ప్రసిద్ధికెక్కి, భక్తుల యాప్తితార్థముల నెరవేర్చునట్టి ప్రత్యక్షదైవము. పవిత్రహృదయముతో శ్రీ స్వామివారిని సేవించినవారికి తీరని అభీష్టములుండవు.

శ్రీవారి సన్నిధిలో రానున్న తెలుగు సంవత్సరాది మొదలు "శాశ్వత నిత్యపూజలు" భక్తాగ్రేసరులైన దాతల గోత్రనామములతో జరిపించుటకు ఏర్పాటుచేయదలచినాము, ఇందుకుగాను ప్రతిదాతనుండి రూ 558/-లు శాశ్వత నిధిక్రింద సేకరించి ఆ ద్రవ్యముమీద వచ్చేసంవత్సర వడ్డీతో సం॥లో వొక్కరోజు వారిపేర శ్రీ స్వామివారికి, అమ్మవారికి అర్చనాదులు జరిపించి, దాతకు తీర్థప్రసాదములు యివ్వబడును.

కావున ఆస్తికమహాశయులెల్లరు పై నిధికి భూరివిరాళములిచ్చి శాశ్వత సభ్యులుగా ఏర్పడి శ్రీ స్వామివారి, అమ్మవార్ల కృపకు పాత్రులుకాగోరుచున్నాము.

ఇతరవివరములు దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనగోరెదము.

పెంచలకోన
తే 17-12-75

ఇట్లు, భక్తజనవిధేయులు
పాలకవర్గము.



Pilot

# పైలట్ డీజల్


## ఆయిలు ఇంజను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడినది.

మిడిల్ ఈస్ట్ దేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నది. మనదేశానికి విదేశ మారక ద్రవ్యాన్ని సమకూరుస్తున్నది.

వీటన్నిటికి కారణం:

పైలట్ ఇంజనుయొక్క పనితనం



శ్రమలేని,
నమ్మకమైన,
సుతిమెత్తని నడత.

6 HP 650 RPM
8 HP 850 RPM
10 HP 950 RPM

తయారుచేయువారు:—

మవాని ఇంజనీరింగు వర్క్స్
10, భక్తినగర్ స్టేషన్ ప్లాట్స్
రాజ్‌కోట్ (గుజరాత్) - 360002

గ్రామ్స్: పైలట్ ఫోన్: 25262 28538

డిస్ట్రిబ్యూటర్సు:—

M/s రాధాకృష్ణా ఎంటర్ ప్రైజెస్,
సుబేదారుపేటరోడ్డు - నెల్లూరు-1.
ఫోన్: 1594.

## లారీ ఏలం

ఇందుమూలముగా యీ వ్యక్తి యందరికి తెలియజేయడమేమనగా ఈ క్రింద కనపరచిన లారీ నెల్లూరు స్టోరేజ్‌హౌస్‌పేట, నవయుగ క్రేడర్సు వారి ఆఫీసు యందు బహిరంగ వేలము వేయబడును. కావలెం పాడదలచినవారు పై కనపరచిన తేదిన వేలంపాడవచ్చును.

—లారీ వివరములు—

A. P. C. 4487
Model 1968
ప్రసాద్ ఫైనాన్స్ కార్పొరేషన్
35, చిన్నతంబిపిళ్ళ,
మద్రాసు-1.


కావలి సబ్ కోర్టులో

ఐ. ఎ. 448/75 ఓ. ఎస్. 51/75

ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్, రెప్రజెంటెడ్ బై ఇట్స్ ఫైనాన్షియల్ కంట్రోలర్, గుంటూరు.

—వాదులు.

అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ, కావలి

—ప్రతివాది.

పై నెంబరు వాదులు దావాను రెప్ప జెంటు కెపాసిటీలో సి. పి. సి. ఆర్డరు 1. రూలు 8 క్రింద పిటీషన్ దాఖలుచేసినారు, నోటీసు వాయిదా 29-1-76 తేది వున్నది

—యం. కృష్ణమూర్తి,
అడ్వొకేటు

రాజమండ్రి సబార్డినేటు జడ్జి కోర్టులో

ఇ. పి. 147/1974 ఎస్. సి. 189/72

మావూరి కృష్ణకుమారి —వాది.

వనుం అన్నపూర్ణ వగైరాలు —ప్రతివాదులు

—వేలం ప్రకటన—

సదరుసెంబరులో ప్రతివాదులకాలూకు ఈక్రింద షెడ్యూలు ఆస్తి 27-1-76 తేది పై కోర్టులో వేలం కాబడును. కాన కావలసినవారు వచ్చి వేలంలో పాడుకోవలెను.

—ఆస్తి వివరం—

తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రి సబ్ డిస్ట్రిక్టులో వేగిన రాజమండ్రి మున్సిపల్ వార్డు 59 అర్యాపురం మూడుగొయ్య సమీపములోనున్న మున్సిపల్ డోరు నెంబరు 9/218, కొత్త నెం 12-22.74 రు గల డాబాయింటికి హద్దులు— [తూ] బత్తిన గురుమూర్తి, [ద] పాలిపల్లి రామాయమ్మ, [ప] కింతా సూర్యనారాయణ [వు] రోడ్డు యీ హద్దులమధ్య 75 చ॥ గజములస్థలం యిందుల డాబాయిల్లు వగయిరాలు వేలం కాబడును.

అమీనా కిమ్మత్తు : రూ 5000-00

వాది కిమ్మత్తు : రూ 750-00

జె. డి. కిమ్మత్తు . నిల్

—వుప్రేవు సూర్యనారాయణమూర్తి
డి. హో. అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

ఇ. పి. 212/1975 ఓ. ఎస్. 308/1978

శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం—
పొట్లపూడి —డి. హో.

కాయపనేని మురళీకృష్ణప్రసాద్ —జె. డి

ఈ నెలుపవ జె డి. ఆగు మీ సేలు నోటీసు నిమిత్తం 17-1-76 తేది వాయిదా వేయబడియున్నది. కాన సదరుతేదికి మీరు స్వయముగాగాని, వకీలుద్వారాగాని వగలు 10 గంటలకు మీరు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనునిమెడల మీపరోక్షములో విచారించి తీర్మానించబడును.

—పి. వి. నరసింహారావు,
డి. హో. అడ్వకేటు.

# స్వీయచరిత్ర

(4వ పేజికొరవ)

తెలుగుసంవత్సరాది వండుగనాడు, అంటే వ్యయనామసంవత్సర చైత్రశుద్ధ పాడ్యమినాడు తిరుచినాపల్లి ప్రవేశించాము

తిరుచినాపల్లిలో నా మిత్రులు మానిక మొదలి, వరదరామనాయక్, అప్పా కి రావు వెంకటరావులు నన్ను తమ ఇళ్లకు ఆహ్వానించారు. శ్రీరంగంలో నా మిత్రులు సదరన్ ప్రొవిన్షియల్ కోర్టు పండితుడైన శేషాద్రిశాస్త్రి ఆహ్వానించేరు. అక్కడ మేము పదమూడు రోజులు గడిపాము, శ్రీరంగం, తిరుచినాపల్లి, జంబుకేశ్వర పుణ్యక్షేత్రాలలో వున్న వివిధదేవాలయాలను సందర్శిస్తూ ఆ రోజులు గడిపాము ఏప్రిల్ 20వ తేదిన తిరుచినాపల్లి వదిలి, మద్రాసుకు తిరుగుప్రయాణమైనాము. ఉట్టుటూరు, వలిగొండపురం, తుబారు, బిటూగూడి, పెన్నాడ, కీలమంగలం, శ్రీముస్తం పవిత్రక్షేత్రం), వృద్ధాచలం, వలదూర్‌పేట, తిరువన్నలూరు, అగరం దండూర్, తిండివనం, ఆచరవాకం,మదురాంతకం, దరంగూలి, మామండూర్, చెంగల్పట్టు, నందివరం, తొండిలివాడి సత్రం మీదుగా ప్రయాణంచేసి 1826 మే 6వ తేదిన అంటే వ్యయనామసం శ్వర చైత్రబహుళ దశమర్నాడి, శుక్రవారం, మద్రాసు సమీపంలోని మైలాపూర్ సేదా సెయింబ్‌థోం చేరుకున్నాము.

మద్రాసుకు చేరుకున్న వెంటనే నా స్నేహితులూ, సహోద్యోగులందరూ, నన్ను చూడటానికి రావడం నాకు చాలా సంతోషం కలగజేసింది. అన్నిటికంటే సంతోషం కలిగించిన విషయం, నా భావమరిది కోటీశ్వరయ్య మైసూరునుంచి అప్పుడేవచ్చి నాకు కనపడటం. ఇతడు అగిలివ్‌గారికి ప్రైవేటు మున్షిగా ఇదివరలో అక్కడకు వెళ్ళాడు. ఈ అగ్గివ్ గారు, గౌరవనీయులైన బె హెచ్. డి. అగ్గివ్ గారి కొమారుడు ఈయన మద్రాసు కొన్నిలకు. ఆ మర్నాడునుంది నేను కోర్టుకు వెళ్ళి, నా పనులన్ని బి వ్యవహారాలు చూసుకోసాగాను. అటుపిమ్మట మూడు నాలుగు రోజుల తర్వాత మైలాపూరుగుంట లేదా కల్లగట్టునవున్న నా దిన్న ఇంటిని వదిలిపెట్టి, ఒక మంచిరోజున 1825 జూలై నెలలో నేను క్రయంచేసినతోటుంగళాలో నూత్న గృహప్రవేశం చేశాను.

1827 మేనెలలో సదరుకోర్టు రిజిస్ట్రారు సహాయోద్యోగి అయిన అలెక్జాండరు మెక్లీగారు, ప్రభుత్వం వారి మలయాళం అనువాదకుడిగా నియామక్ జై ఒక స్వదేశీయుణ్ణి తనవద్ద సహాయకుడిగా నియమించవలసిందని కోరుకున్నాడు. రెగ్యులేషన్స్ మొదలైనవి ఆ భాషలోకి అనువదించడంలో సహాయపడేందుకుగాను, ఈ సహాయకుడవసరమని ఆయన కోరుకున్నాడు. నా భావమరిది కోటీశ్వరం ఇంగ్లీషు, తెలుగు, కన్నడం, తమిళం, హిందూస్తానీ, మలయాళ భాషలలో మంచి ప్రావీణ్యమున్నవాడు. వాటిపై అధికారం సంపాదించాడు. మొదటి మూడు భాషలకు సంబంధించి కాలేజి బోర్డువారి పరీక్షలు ప్యాసైనాడు. అప్పటికింకా ఏ ఆఫీసులోనూ ఏ ఉద్యోగంలోనూ చేరలేదు. అందువల్ల పైన నేను పేర్కొన్న అధికారి ఇతణ్ణి కోరుకొని, తన వద్ద నియమించుకోవడానికి నన్ను అడిగారు. నాకీ విషయం అంగీకారమేనా? అని. నా కంగీకారమే అని తెలియజేశాను. మెక్లీన్‌గారు నెలకు పదివరహాల జీతంపైన కోటీశ్వరంను ఉద్యోగంలో నియమించారు.

1827 జూన్ నెలలో మొనరబిల్ గవర్నర్‌గారైన సర్ థామస్ మన్రోగారు దక్షిణమండలాలు పర్యటించవలెనని నిశ్చయించి, మెక్లీన్‌గారిని తమవెంట రావలసిందిగా కోరారు. మెక్లీనుగారు నా భావమరిదిని తనవెంట రావలసిందిగాకోరారు. ఈ కోరికను కూడా నేను అంగీకరించక తప్పించుకోదు. అందువల్ల మెక్లీనుగారితో కోటీశ్వరాన్ని వెంటపంపించాను. గవర్నరుగారి పరివారం గుత్తిచేరగానే,కలరా లేదా విషూచి బాధ్యం అక్కడ ప్రబలి, యూరోపియన్‌లను, స్వదేశీయులను చాలామందిని కబళించింది. 1827 జూలై 6వ తేదిన గవర్నరైన సర్ థామస్ మన్రోగారుకూడా మరణించారు. అంతకు క్రిందటిరోజుననే అంటే జూలై 5వ తేదిన, తన 22వ ఏట సర్వజిత్తునామ సంవత్సర ఆషాఢ శుద్ధ ద్వాదశినాడు, నా నిర్భాగ్యపు బావమరిది కోటీశ్వరం, ఈ భయంకర దురదృష్ట వ్యాధికి గురియై గతించాడు. ఈ విషాదవార్త అతడి సహా యోద్యోగి అయిన ఎమ్. రామయ్యా అనే అతడి ద్వారా నాకు చేరటంతో, 1827 జూలై 11వ తేదిన నేను సెలవు తీసుకొని, కోటీశ్వరం భార్యను వెంటబెట్టుకొని మద్రాసునుంది సకుటుంబంగా, నా నిర్భాగ్యపు బావమరిది తల్లిదండ్రులను ఓదార్చటానికి కొనిదేనుకు బయలుదేరి వెళ్ళాను.

—— (వశేషం)

## ఉన్నమాట

(3వ పేజి కొరవ)

విరుదాటిన తర్వాత తెప్పకగలేసినట్లు, వ్యయికేటు ప్రాక్టీసులో పాతుకున్న పిమ్మట, ప్రభుత్వోద్యోగాన్ని కాలదన్ని వేస్తున్నాడు! డాక్టర్లది ఎంత అల్పసంపాయిష్యమో ఒక్క సాదృశ్యం చెప్తాను: తన కూతురుకు ఒకదిన్న అపరేషన్ చేయించాలని ఒకవ్యక్తి ఒక ఎం. ఎస్ వద్దకు సలహాకు పోయాడు. అపరేషన్ చేసేది అయినే అయినా, ఇంకో ప్రయివేట్ ఆస్పత్రిలో చేస్తాడు. అమ్మాయిని తీసుకరండి, అపరేషన్‌కు ఫిట్టోకాదో చూస్తానన్నాడు. అతను తీసుకపోయాడు; ఓయస్, నిజమే వంగా అపరేషన్ చెయ్యొచ్చు, రేపు హాస్పిటల్‌కి అస్పత్రిలో హాజరుకాండి అన్నాడు ఆసలహా చెప్పిందాంకి ఇరవై అయిదు రూపాయలు ఫీజు తీసుకున్నాడు; అపరేషన్ చేసేదాంకి వేరేచట్టం పుచ్చుకున్నాడనుకోండి! డాక్టర్ల దోపిడికి ఇదొక దిన్న సాదృశ్యం మాత్రమే!

అది పోనిండి మొదటికి వస్తాము: చీటీ డాక్టర్లు ఒక్కొకుటుంబాన్ని దత్తత తీసుకోవాలనుకున్నారు. ప్రశంసనీయమైన విషయం. అవిధంగానే మగడాక్టర్లుకూడా ఎందుకు చేయకూడదు? కొన్ని సంవత్సరాలక్రితం రోటరీక్లబ్బు ద్వారానో, స్వతంగానో డాక్టర్లు పేదసాదకు వుచిత వైద్యసేవ చేసేవారు. పల్లెటూళ్ళకు పోయి కూడా రోగులను చూచివచ్చేవారు. ఇప్పుడది కూడాపోయింది, ఆ కాలాన్నిమాత్రం అర్థవకు వినియోగించుకుంటే పోలేదా అనుకున్నారో ఏమో! డాక్టర్లు మరలా పూర్వపు సేవాదోరణికి రావాలని ఈ రచయితకోర్కె. ఒక్కొడాక్టరు ఒక్కో కుటుంబాన్నికాదు; తమ స్వగ్రామాన్ని, లేదా అందుబాటులోవున్న ఒకగ్రామాన్ని ఎన్నుకోవాలి, వారానికొకరోజు ఆగ్రామానికి పోవాలి; రోగులను చూడాలి; వైద్యసలహా యివ్వాలి. వీలైతే తమ సంపాయిష్యంనుండో, లేదా ఇతరసంస్థలనుండి లభించేదానినుండో రోగులకు వుచితంగా మందులుకూడా యివ్వాలి. కావలి విశ్వోదయవారు ఇటువంటి సేవాకార్యక్రమాన్ని అమలుజరుపుతున్నారని విన్నాను. ప్రతి డాక్టరు తనకు కానుగా యిటువంటి కార్యక్రమాన్ని చేపట్టాలి; తమ అర్జనలో కొంత ఈవిధంగా సద్వినియోగం చేయాలి, సార్థకం గావించాలి. దీనివల్ల తమకీర్తికాయం ధన్యంకావడమేకాదు; పూర్వపుణ్యం విశేషంగా తమకు లభించవచ్చు వైద్యవృత్తి పునీతమవుతుంది.

ఈ విషయంలో నెల్లూరు డాక్టర్లలో ఎవరు ముందడుగువేస్తారో చూద్దాం!

——

## పంచాయతీరాజ్

(3వ పేజి కొరవ)

కాసనసభ ఎన్నికలలో, పం. రాజ్‌లో కలిసేవారే కలసిస్తారు. ఆకలయిక, ఈ కలహం రెండూ దేశానికి అవసరమే.

అసలు దేశానికేకీ శే గొరవంబివారు పార్టీ రహితంగా ప్రభుత్వం కావాలన్నారు వ్యవస్థకానికి అది బలా వుంచండి. పం. రాజ్ మద్దుపరకు పార్టీతో నిమిత్తంలేని సేవా పరాయణత్వంతో నిండినవారు- పార్టీలో ముఖ్యులైవుండికూడా- అధిపత్యానికి వస్తారు.

కాసనసభలోకి కాసనాల వరవడి- అనేక పాలసీల రీత్యాగల వేదాలు తెలిసిన వారు, యోగ్యులు, సమర్థులు, నిజాయితీపరులు పార్టీ అభ్యర్థులుగా గట్టిగా కొట్టాడి నెగ్గినవారు నెగ్గుకారు.

ఎవ్వరు కలియవలెనో, ఎక్కడ కలహించవలెనో తెలిసినదే సంస్కారంగల జీవనం.

పెద్దలు, పిన్నలు అంతా ఆలోచించండి.

——

## ఆంధ్రదీపిక

(4వ పేజి కొరవ)

రంగనాయకులశ్రేష్ఠి ఆంధ్రదీపిక వ్యాప్తిలోకి వచ్చుటకు కారణమున్నది. క్రీ. శ. 1852 లో ద్రాక్షారామ శాసనము వెలువడిన తరువాత క్రీ. శ. 1885 లో శబ్దరత్నాకరము ప్రకటితమగువరకు తెలుగు నిఘంటువులులేవు. ద్రాక్షారామశాసనము బయల్పడక ముందే తెలిపితిని. శబ్దరత్నాకరము ప్రకటితమైనను అది అకాలమున హెచ్చు మూల్యము-వెల పదిరూపాయలుండెడిది. పాఠశాల కళాశాలలో మాత్రమేవుండెడిది ప్రజాసామాన్యమునకందరకు అందుబాటులోనుండే నిఘంటువు రంగనాయకులశ్రేష్ఠి ఆంధ్రదీపిక. అందువలన క్రీ.శ. 1895 లో కూడ ముద్రితమైనది డెమ్మీ సైజు - కాగితముంత మందిదికావు. పూర్వగ్రంథాలయములో నిది లభింపను. తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయమున నొక ప్రతిగలదు.

శబ్దరత్నాకరమున్నను, దానిని సంస్కారముగలవారు, పండితులు మాత్రమే వుపయోగించెదివారు. ఇందువలననే ఆంధ్రదీపిక ప్రచారములోనికి వచ్చినది. దీనిననుసరించియే, మహాకాసుబ్బారాయుడుగారు ఆంధ్రశబ్ద చంద్రికరచించిరి.

ఈ ఆంధ్రదీపిక మూలమునకర్త, మందారు రంగనాయకులశ్రేష్ఠి పేరే ఎవ్వరు నెఱుంగరు

రంగనాయకులశ్రేష్ఠి రాసు మాదిరి వెంకటాచ్యారి ఆంధ్రదీపిక చూడికకలదియు అది పూర్తిగా ముద్రించుటకు ఆధారమును లేదనియు, అకారణముగా తాను వీరిక మొదలైనవాటిని విడిచిపెట్టి సంగ్రహరూపమున దాని ప్రకటించినట్లయి తెలిపి యుండినయెడల అటు మాదిరి వెంకటాచ్యారి పేరును, ఇటు రంగనాయకులశ్రేష్ఠి పేరును, ఆంధ్రదీపికతో బిరుదాయిగా నుండెడిది.

కాని రంగనాయకులశ్రేష్ఠి, మాదిరి వెంకటాచ్యారి పేరును పూర్తిగ విస్మరింప జేసి, గ్రంథకర్తృత్వము తనకే ఆరోపించుకున్నందున-

ఇది గ్రంథచౌర్యము.

——

## వేడుకలు-విశేషాలు

(3వ పేజి కొరవ)

పాతికేళ్ల చరిత్ర కలిగిన ఏవీఎస్ సంస్థ వెనుక మనకు కనుపించే ఒకేఒక వ్యక్తి శ్రీ కుర్రపాటి కుటుంబరావు. వ్యక్తిత్వాభివృద్ధిమీద అయినా, ప్రవృత్తిరీత్యా శ్రీ కుటుంబరావు నాయకత్వపు లక్షణాలు కలిగిన వ్యక్తి రాష్ట్రంలో అవార్డ్ చిత్రనిర్మాత సభ్యుడుకూడా శ్రీ కుటుంబరావు. ఏటా యింతమందిని సమీకరించటం, యింత మనంగా ఏర్పాట్లుచేసి, మళ్ళీమళ్ళీ యీ వుత్సవాలు జరగాలని నలుగురూ అనుకొనే విధంగాను, యీ బహుముఖీయ కామూ పొందాలని సినిమావారు ఆశించేట్లు శ్రీ కుటుంబరావు నిర్వహిస్తున్న యీ సంస్థ భవిష్యత్తులో యింకా ఎన్నో విజయాలు సాధించాలి!

——






## వైతుమహాశయులకు మా ఆహ్వానం

9672 అను కొత్త మొలగొలుకుల వరిరకము పంట అంత బాగుగా రావటంలేదని వార్లు వచ్చినది. కాని అది నిజముకాదని నా అనుభవము. నేను కనుపర్తిపాడులోని నా పొలములో 11 ఎకరముల విస్తీర్ణములో నెల్లూరు జిల్లా అగ్రికల్చరల్ డెప్యూటి డైరెక్టరుగారైన శ్రీ కోటేశ్వరరావుగారి ప్రత్యక్ష పర్యవేక్షణలో పండించినాము. వంట జనవరి మొదటివారంలో కోయుటకు సిద్ధంగా వున్నది. ఎకరమునకు 23 వుట్లు ఏ పరిస్థితులలో తగ్గదని నా అంచనా. మేము మామూలు మొలగొలుకు పంటకు వాడినంతమాత్రమే రసాయనిక ఎరువులు వాడినాము. 9672 రకము పైరును చూడదల్చుకొన్నవారు మా పొలములో చూడవలసినదిగా హృదయపూర్వకముగా ఆహ్వానిస్తున్నాం.

దీనిని తయారుచేసిన నెల్లూరు వరి పరిశోధనాకేంద్రమయిన్ అసిస్టెంటు డైరక్టు స్పెషలిస్టు శ్రీ రామచంద్రరావుగారు, ఆ విత్తనమునుగూర్చి రైతులకు చెల్లడి చేసి శ్రమపడిన నెల్లూరు అగ్రికల్చరల్ డెప్యూటి డైరెక్టరు శ్రీ కోటేశ్వరరావుగార్లు అభినందనీయులు.

ఇట్లు,

పల్లంరెడ్డి రమణారెడ్డి

# కావలిసమితి ఉపాధ్యక్షునిమీద అవిశ్వాసం?

(5 వ పేజీ తరువాయి)

వారాడు తర్వాత కోట. నృత్యసంగీత కళాశాల నూతన భవనాన్ని ఓబులురెడ్డి గారు ప్రారంభించారు. సమితిరాజా శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి స్వాగతించారు.

శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి- స్త్రీల కళాశాల, నృత్యసంగీత కళాశాలల భవనాలకు మూడులక్షలు సేకరించి యిచ్చామనుకుంటే, ఆ కళాశాలల నిర్వహణబాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. దుగరాజపట్నంను చిన్న రేవుగా అభివృద్ధిచేస్తే ఆప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధిచె దగలదని సూచించారు.

కాలేజీలను ప్రభుత్వంస్వాధీనం చేసుకోవడం ఈ సంవత్సరం వీలుకాదన్నారు గవర్నరు.

తిరుగు ప్రయాణంలో ఓబులురెడ్డిగారు తుమ్మూరువద్ద ఆగి, హరిజనులకోసంగాను 80 వేల ఖర్చుతో నిర్మింపబడుతున్న లిఫ్ట్ యిరిగేషన్ పథకం చూదారు.

### కావలి అవిశ్వాసం

సమితి ఉపాధ్యక్షుడైన శ్రీ శోనేని అంకయ్యనాయుడు పై అవిశ్వాస పత్రం ఒకటి తయారవుతున్నది. ఇప్పటివరకు 29 మంది చేవ్రాళ్ళు చేశారట. మొత్తం సభ్యుల సంఖ్య 43. ఈ పత్రంమీద ప్రెసిడెంటు శ్రీ కె. యానాదిరెడ్డి ఇంకా చేవ్రాలు చెయ్యలేదు; రెండుమూడు రోజులలో చెయ్యవచ్చునని వదంతి.

అంకయ్యనాయుడు అసలు యానాది రెడ్డి వర్గీయుడు. అటువంటిది యానాదిరెడ్డే ఆతనిని తొలగింపుకు ప్రయత్నిస్తున్నాడంటే విశేషమేమిటి! మొన్న యూరియా కుంభకోణం వ్యవహారంలో శ్రీ అయ్యపరెడ్డి ప్రభృతులు తయారుచేసిన మహజరుమీద అంకయ్యనాయుడుకూడా సంతకం పెట్టాడట; అది తనమీద వ్యతిరేకచర్య కాబట్టి, యానాదిరెడ్డి ఈ ప్రతీకారానికి పూనుకున్నాడని అంటారు. ఎమర్జెన్సీలో దేశమంతా ప్రశాంతంగా వుండగా, ఒక్క కావలి సమితి రాజకీయాలుమాత్రం రచ్చకెక్కుతున్నాయి!

### కావలి రాజకీయాలు- యూరియా గొడవ

గతవారం మావార్తమీద కొత్తపల్లి సర్పంచ్ శ్రీ ఎం. మాలకొండయ్య పొడవైన వ్యాఖ్య వ్రాశారు. వ్యవహారం పెద్ద పెట్టిన గోల్‌మాల్ అయిన సంఘటనను ఆ డీలర్ రైతులో సక్రమమంటూ తేల్చి వ్రాయడం కాస్త ఓదార్యాన్ని కల్గించింది -అంటున్నాడు శ్రీ మాలకొండయ్య.

మాలకొండయ్యగారి వ్యాఖ్య అంతా చదివితే మాకు అర్థమైంది - ఆ డెమూ స్ట్రేటరు అక్రమ పుసుకుంటున్నాడని. ఈ కుంభకోణంకూడా ఆతని అక్రమాల జాబితాలోనే చేరుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. మేము గతవారమే చెప్పాము, ఆ డెమాన్‌స్ట్రేటర్ ఎవరో, ఆతని వ్యవహారమేమిటో మాకు తెలియదని. మేము ఆ యూరియా సంఘటననుగూర్చి ఇక్కడ విచారించాము; లోతుగానే విచారించాము. రాజకీయాలతో నిమిత్తంలేని వర్గాలనుండి, అధికార వర్గాలనుండి తెలిసింది, గట్టిగా తెలిసింది, అందులో కుంభకోణమేలేదని వర్షానికి కరిగిపోయిన విషయం వాస్తవమని తెలిసింది. అప్పుడే ప్రత్యక్షంగాచూచి విచారణ జరిపిన వున్నతాధికార్లు అందులో దగా వ్యవహారమేదేదని బల్లగుద్ది చెప్తుంటే, అదికుంభకోణమని ఏ ఆధారంతోచెప్తారు?

అటువంటప్పుడు, అది కుంభకోణమని వ్రాయమంటాడు శ్రీ మాలకొండయ్య! మీ రాజకీయ రంగుటద్దాలలోనుంచి మమ్మల్ని చూడమనడం సమంజసమా?

డెమాన్‌స్ట్రేటరు తగినంత జాగ్రత్త వహించి వుండవలసిందని, ఆ శ్రద్ధ కొఅతనిమీద చర్యతీసుకోవాలని శ్రీ మాలకొండయ్య సూచిస్తున్నారు. ఇటీవల గోడవున్‌నుండి 86 బస్తాల దొంగతనం పోయినవంటూ, వాచ్‌మాన్‌ను సస్పెండ్ చేసి చేతులు కడుక్కున్నారని, ఈ విషయం కూడా విచారించాలని మాలకొండయ్య కోరుతున్నారు. వ్యవసాయశాఖ వున్నతాధికారులు గమనించవలసిన విషయాలివి.

### మద్రాసు-సూళ్ళూరుపేట రైలు

మద్రాసు–సూళ్ళూరుపేట మధ్య ఒక ప్యాసింజర్ ట్రెయిన్ వేశారు. 10 తేది ప్రారంభోత్సవం జరిగింది మద్రాసు డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. పార్థసారథి ప్రారంభించారు. రాత్రి 9-30 గంటలకు సర్వాలంకారభూషితంగా మద్రాసు నుంచి ప్యాసింజరు వచ్చింది; సూళ్ళూరుపేటీయులు ఘనంగా స్వాగతించారు.

పార్థసారథిగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కె. ప్రభాకర్, శ్రీ ఆనంద కృష్ణయ్య, శ్రీ వి మునికృష్ణయ్యగుప్త ప్రసంగించారు; దక్షిణ అం. ప్ర. రైల్వే వినియోగదార్ల సంఘం సాధించిన విజయాలను శ్లాఘించారు. ఈ ప్యాసింజరుకూడా ఆ సంఘం సాధించిందే! సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కాళంగి రాజగోపాల్‌చెట్టి వందనాలు చెల్లించాడు.

### నాలుగు సమితులలో ఇద్దరు మంత్రులు

గవర్నరుగారు అటు వెళ్ళంగానే ఇటు ఇద్దరు మంత్రులు వేంచేశారు - 20 తేది. పంచాయితీ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు గూడూరు, కోట సమితులు; చేనేత మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి ఇందుకూరుపేట, బుచ్చి సమితులు హడావుడిగా పర్యటించివెళ్ళారు.

గూడూరు సమితిలో 20 తేది ఉదయం మంత్రి శ్రీ లు. ల. దాసు సభను జి. ప. చేర్మన్ శ్రీ మేగోరె అధ్యక్షించాడు. సమితి రాజా శ్రీ సి. సి. ఆర్. గోపాలరెడ్డి తన సమితిలో మైనరిరిగేషన్ వనరులకు, రోడ్ల మరమ్మత్తులకు అధికంగా నిధులివ్వాలని కోరాడు

తుదిరూపం దిద్దుకొంటున్న పంచాయితీరాజ్ చట్టంద్వారా విప్లవాత్మకమైనమార్పు లెన్నో తీసుకరాబోతున్నామని; జిల్లా కలెక్టర్లకు పంచాయితీ రాజ్యంతో సంబంధం లేకుండా చేస్తున్నామని; పంచాయితీ ఎన్నికల్లోని లోపాలను సరిదిద్దబోతున్నామని; సమితులకు, జి ప. లకు అధికాధిక అధికారాలివ్వనున్నామని మంత్రి చెప్పారు.

తర్వాత కోట సమితి రెట్టపల్లెలో పాదరక్షల తయారీ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. లెదర్ ఇండస్ట్రీస్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ రాజనరసింహా సభను అధ్యక్షించాడు; జాయింట్ డైరెక్టరు శ్రీ పి.ఎస్. కృష్ణయ్యపాల్గొన్నాడు.

రెట్టపల్లె చుట్టుపక్కల చెప్పులకుట్టే బ్లాక్ కే కుటుంబాలు దాదాపు 200 వున్నాయని, వారికొక శిక్షణా కేంద్రాన్ని స్థాపించి, భవనం నిర్మించాలని ఎమ్మెల్యే శ్రీ శ్రీనివాసులురెడ్డి కోరాడు. రెట్టపల్లెకు రక్షిత మంచినీటి పథకం కావాలన్నాడు సమితి రాజా శ్రీ ఎన్. సి.

ఈ కేంద్రాన్ని సాధించడంలో శ్రీనివాసులురెడ్డి చేసినకృషిని మంత్రి దాసు అభినందించి, మంచినీటి పథకం విషయంలో సహాయం చేస్తామని అన్నాడు.

చిట్టమూరులో టెలిఫోన్ ఎక్స్‌చేంజ్‌కి మంత్రి లు. ల. దాసు శిల్పను కత్తిరించాడు.

చిట్టమూరు - వాకాడు రోడ్డును పూర్తి చేయించి, ఆప్రోచ్‌రోడ్డును రిపేరు చేయించవలసిందిగా సర్పంచ్ శ్రీ గణపర్తి మార్కండేయులునాయుడు కోరాడు

నల్లపరెడ్డి సోదరులు కడివేడులో మరొక ఎక్స్‌చేంజి ఏర్పాటు చేయాలని కోరారు.

టెలిగ్రాఫ్స్ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎస్. విశ్వనాథం, ఎస్. డి. ఓ. శ్రీ డి. సూర్యారావు ప్రభృతులు ఉపన్యసించారు; శ్రీ రాజనరసింహ అధ్యక్షించారు.

చిట్టమూరును సర్వతోముఖంగా అభివృద్ధిచేసి, సకల సౌకర్యాలూ ఏర్పరచినందుకు సర్పంచ్ మార్కండేయులు నాయుణ్ణి మంత్రి మరీమరీ అభినందించారు.

తర్వాత మంత్రిగారు వాకాడువెళ్ళి, సంస్థలను చూదారు; ఇట్లాంటి సంస్థలను తానింతవరకెక్కడా చూడలేదని, అవి శాంతినికేతన్‌ను గుర్తుకు తెస్తున్నాయని అన్నారు.

వాకాడు పంచాయితీరోడ్డు బాగుపర్చడానికి ప్రత్యేకనిధులివ్వాలని, హరిజనగ్రామంగావున్న మూలపడవకు మంచినీటి పథకం మంజూరుచెయ్యాలని శ్రీ జనార్దనరెడ్డి కోరాడు.

వాకాడు పంచాయితీ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చవలసిందిగా శ్రీ బాలకృష్ణారెడ్డి కోరాడు.

సాయంత్రం కోట సభలో మంత్రి మాట్లాడుతూ- జి. ప. లకు, సమితులకు స్పెషలాఫీసర్లను నియమించబోతున్నామని పత్రికల్లో వచ్చినవార్త సర్వాబద్ధం - అని నిర్ద్వంద్వంగా ప్రకటించారు. శ్రీమతి పెళ్ళేరి శ్రీదేవమ్మ ప్రాథమిక పాఠశాలా భవనానికి మంత్రి 'కార్నర్‌స్టోన్' వేశారు.

చేనేతమంత్రి శ్రీ డి. మునుస్వామి 20 తేది ఇందుకూరుపేటసభలో పాల్గొన్నారు. 41 వేలతో కొత్తగా కట్టిన కోఆపరేటివ్ రూరల్‌బ్యాంకు గోడౌన్ను స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డి ప్రారంభించారు. ఆ సభను మంత్రి మునుస్వామి అధ్యక్షించారు.

రూరల్‌బ్యాంకును పటిష్ఠంగాను, చిన్నకారు రైతులకు బలహీనవర్గాలకు సహాయకారిగాను రూపొందించినందుకు బ్యాంకు అధ్యక్షుడు శ్రీ గునుపాటి సుబ్బరామరెడ్డిని ఆర్. డి. ఆర్. అభినందించారు.

సహకారరంగంలో, జిల్లా రైతాంగానికి ఖరీఫ్ సీజన్లో 3 కోట్ల 15 లక్షలు రుణాలిచ్చామని జిల్లా సహకార శాఖాధికారి శ్రీ టి. వి. హెచ్. సోమేశ్వరశర్మ తెలియ చేశారు. ఇందుకూరుపేట రూరల్‌బ్యాంకు రైతు సభ్యులకు స్టేట్‌బ్యాంకుద్వారా ఏటా 6 లక్షలిస్తున్నామన్నారు నెల్లూరు బ్రాంచ్ ఏజంటు శ్రీ ఎ. శ్రీనివాసు.

అదేరోజున బుచ్చిసమితి- ఇస్కపల్లి పట్టపుపాలెంలో ప్రాథమిక పాఠశాలా భవనానికి మంత్రి మునుస్వామి శిల్పను కత్తిరించాడు. కలెక్టరు శ్రీ అర్జునరావు అధ్యక్షించిన ఆ సభలో స్పీకర్ శ్రీ ఆర్. డి. ఆర్. 98 మంది గ్రామస్థులకు నైలాన్ వలలు యిచ్చారు. సమితిరాజా శ్రీ మే. బాలకృష్ణారెడ్డి బెస్తవారికి ఇంకా అధికంగా సహాయం చెయ్యాలని కోరాడు.

### సూళ్ళూరుపేటవింతజననాలు!

సూళ్ళూరుపేటలోని బిజహ నర్సింగ్ హోం అనే ప్రయివేటు ఆస్పత్రిలో 18 తేదీ ఒక వింతశిశువు జన్మించింది. ఆ శిశువు గుండె పైభాగం - భుజాలు, తల వగైరా-చక్కగా సహజంగా వుంది, కానీ దిగువభాగం మాత్రం అసలులేదు. జడి దంకనుండి ఒకకాలు వ్రేలాడింది. విచిత్రం ఏమిటంటే-బిడ్డ-అని చెప్పడానికి వీల్లేని ఈ మాంసపుగడ్డకు రెండు గంటలదాకా ప్రాణం వుండిందట!

అదే ఆస్పత్రిలో వరుసగా అదేవారంలో ఒకకాన్పులో ముచ్చటగా ముగ్గురు బిడ్డలు పుట్టారు-ఒక ఆడ, ఇద్దరు మగ. తల్లికి అది ఏడవకాన్పట. ఆమె వయస్సు 40. తైదోలో ఫ్యామిలీప్లానింగుకి!

## పంచాంగం

### గ్రహత్రయం

76 జనవరి 1, 2, 3. తేదీలలో ధనురాశియందు రవి, బుధ, చంద్రయుతం.

### మూలకార్తె పూర్తి

7తే డిసంబరుతో మూలకార్తె పూర్తి

### డిసంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 27 శని | దశమి | రా.. 2-49 గంట | |
| 28 ఆది | ఏకాదశి | రా. 2-45 | ,, |
| 29 సోమ | ద్వాదశి | రా. 10-54 | ,, |
| 30 మంగళ | త్రయోదశి | రా. 9-22 | ,, |
| 31 బుధ | చతుర్దశి | రా. 8-16 | ,, |

### 76 జనవరి తిథులు

| | | | |
|---|---|---|---|
| 1 గురు | అమావాశ్య | రా. 7-31 | ,, |
| 2 శుక్ర | పుష్య శుద్ధ పాడ్యమి | రా.7-21 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి


## రైతుయోధులకు జేజేలు

"జయ"- అంటే ప్రజల మనోరథంమీద ఎత్తినజయపతాక

"సోనా"- అంటే దీక్షా స్వర్ణ కంకణ ధారణ

"రత్న"- అంటే రత్నాలరాసులవంటి కళ్ళంలో పంటకుప్పలు

"జగన్నాథ్"- అంటే ప్రగతివైపు పరువెత్తే జగన్నాథ రథచక్రాలు

ఇవన్నీ వేటికి పేర్లు? ఇవి మన రాష్ట్రంలో పండిస్తున్న మేలురకం వంగడాలు.

పొలాలలో హలాలతో ప్రకృతిమీద యుద్ధం చేస్తున్న రైతువీరులకు జేజేలు.

★ గడచిన ఏడాది రాష్ట్రంలో వరిధాన్యం ఉత్పత్తి 53.52 లక్షల టన్నులు. 1974-75 లో 14 లక్షల ఎకరాలకు పైగా వరిపైరు వేశారు.

సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు.

DIPR No. 2 Letter No. 1152/Advt./C3/75

# 10% తగ్గింపు

అన్నిరకాల వస్త్రాలమీద

క్రిస్టమస్, సంక్రాంతి
పండుగల సందర్భంగా

15-12-75 నుండి 15-1-76

★

ఈ అవకాశమును మీ మిత్రులు, అభిమానులు
ఎల్లరు వినియోగించుకోవలసిందిగా
కోరుచున్నాము.

★

## కామధేను శిల్క్ హౌస్

చిన్నబజారు :: నెల్లూరు.

Tel: 346



## శ్రీ రామ ఫైనాన్స్ కార్పొరేషన్

5/356, శ్రీరంగరాజపురం – నెల్లూరు-2

వెనిఫిషియల్ కం సేవింగ్ స్కీము

43 వ డ్రా 22.12.75

1164 జి. కృష్ణమూర్తి – నెల్లూరు.
286 యస్. కృష్ణమూర్తి – నెల్లూరు.
1348 యం. సూర్యనారాయణ – నెల్లూరు
625 జి. మంగళా – వెంగళరావు.
1437 కె. లక్ష్మిమాలతి – నెల్లూరు.

శ్రీ రామా స్మాల్ సేవింగ్ స్కీము

35 వ డ్రా 9-12-75

183 మునగా అనూరాధ – కోవూరు
1 పి. వి రమణయ్య – నెల్లూరు.

మిరపనారు

కావలసినవారు సంప్రదించండి.

—అడ్రసు—

వరదగండ్ల సుబ్బులు
పోస్టాపీసు ప్రక్కన
వెంకటాచలసత్రం


నెల్లూరు ప్రి. డి ము. కోర్టులో
ఇ. పి. 118/73 ఓ. ఎస్. 161/59
నెల్లూరు మునిసిపల్ కౌన్సిలు –పిటీషనరు
ముబందార్ లక్ష్మిబాయమ్మ -రెస్పాండెంటు
ఈనెంబరుడిక్రిబాకీకిగాను రెస్పాండెంట్ల
కాలాకు నెల్లూరు వార్డు నెం 14, ఆదారి
వీధిలోని డోరునెం 38 గల యిల్లు స్థలము
పై కోర్టువద్ద శే 27-1-76 ది యే లం
వేయబడును. డిక్రీదారు విలువ: రూ 2500
అమీనా విలువ: రూ 23000.
—మేనకూరు మోహనరామరెడ్డి,
పిటిషనరు అడ్వకేటు.


త్వరపడండి! ఆలసించిన ఆశాభంగం!

1-11-75 నుండి 14-1-76 వరకు

సంక్రాంతి పండుగ
సందర్భముగ

మా షాపులోని అన్నిరకాలపై

5% మొదలు 50% వరకు

రిబేటు యివ్వబడును.


## రాయవరపు శంకరయ్య అండ్ సన్స్

ట్రంకురోడ్డు :: నెల్లూరు.

ఫోన్ : 138

నెల 1-కి రు 10.00 లు చెల్లించే ఒక సంవత్సరం
కాలపరిమితిగల స్కీములో చేరి మంచి
వస్త్రములను పొందండి.






5/6 H. P. 7/8H. P.

తయారుచేయువారు :
పటేల్ మాన్యుఫాక్చరర్స్, రాజకోట్
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
బాట్లిబాయ్ & కంపెనీ, ప్రై. లి. మద్రాసు.

BATLIBOI

దేశసౌభాగ్యానికి పెన్నెముక రైతు! రైతు ప్రేరుకు పెన్నెముక

బాట్లిబాయ్ అండ్ కంపెనీవారి

## ఫీల్డు మార్షల్

ఆయిలు – ఇంజను

రైతు శ్రమించి ప్రతి స్వేదబిందువుతో తన పొలాన్ని తడపాలని చూస్తాడు, ఫీల్డు మార్షల్ రైతుకు చేయూతనిచ్చి పాతాళగంగను సునాయాసంగా ప్రైతులాని ప్రేరుకు అందిస్తూ

రైతు సౌభాగ్యానికి పాటుబడుతుంది!
నిజమైన స్నేహితుడుగా నిలబడుతుంది!!

బాట్లిబాయ్ కంపెనీవారి మోటార్లు, జనరేటర్లు, పంపుసెట్లు, ఆయిల్ ఇంజన్ స్పేరుపార్టులు మావద్ద లభించును.

## జనతా ఇంజనీరింగ్ కంపెనీ

బృందావనం – నెల్లూరు-1.

ఫోన్ : 877.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot, Press, 170, Thipparajuvari Street, Nellore A. P.